CHAITHANYA RATHAM SATURDAY 15 APRIL 2023 https://www.telugudesam.org/



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## 'చంద్రన్న' రోడ్ షోలో పోటెత్తిన జనవాహిని





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## 70 రోజులు, 900 కిలోమీటర్లు





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

అంబేద్కర్ గొప్పదనాన్ని భావితరాలకు తెలియజేయాలనే ఆలోచనతో అమరావతిలోని దళితులు ఎక్కువగా వున్న శాఖమూరుని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతూ, రూ.100 కోట్లతో 20ఎకరాల్లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, లైబ్రరీ పార్కుతో కూడిన స్మృతివనం ఏర్పాటుకు ఆనాడు శ్రీకారం చుట్టాం.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



## యువగళంలో 9వ మైలురాయి

**ప్యాపిలి బిసి కాలనీలో శిలాఫలకం ఆవిష్కరించిన లోకేష్**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్ర శుక్రవారం మరో మజిలీ చేరుకుంది. డోన్ నియోజకవర్గం ప్యాపిలిలో 900 కిలోమీటర్ల దూరం పూర్తి చేసుకున్నది. ఈ సందర్భంగా ఆలూరు. IVలో

# వైసీపీ సైతాన్‌ను పారద్రోలండి

**- చంద్రబాబు పిలుపు -**



రాష్ట్రం నుంచి వైసీపీ సైతాన్ ను తరిమి కొట్టాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

**డబ్బంతా ఇడుపులపాయ సొరంగంలో దాచిపెడుతున్నారా?**

**ప్రజలంతా పేదలుగా ఉండాలన్నదే జగన్ సంకల్పమా**

**ఏపీని దొంగల ముఠా దోచుకుంటోంది**

**క్విట్ జగన్ - సేవ్ ఆంధ్రప్రదేశ్ అందరి నినాదం కావాలి**

**తెలంగాణ నేతల వ్యాఖ్యలుకు బాధ అనిపించటం లేదా?**

కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి నూజివీడు లో జరిగిన భారీ బహిరంగసభలో చంద్రబాబు ప్రసంగించారు. 2019 లో టిడిపి అధికారంలోకి వచ్చి వుంటే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో వుండేదని చంద్రబాబు చెప్పారు. ప్రస్తుతం జగన్ ఆస్తి రూ. 510 కోట్లు. ఆ డబ్బంతా IIలో

## జనప్రవాహంలా సాగిన చంద్రన్న రోడ్ షో

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మూడురోజుల పాటు ఉమ్మడి కృష్ణా జిల్లాలో నిర్వహించిన రోడ్ షోలకు అద్భుత IVలో



## జగన్ వల్లే రాష్ట్రానికి ఎక్కువ నష్టం

**పాస్టర్ల సమావేశంలో చంద్రబాబు**



**హక్కుల్ని కాలరాసే అధికారం ఎవరికీ లేదు**

**జీవచ్ఛవాల్లా ఎంతకాలం బతకాలి?**

**పేదరిక నిర్మూలనకు ముందుకు రావాలి**

**క్రైస్తవ విద్యాసంస్థల కబ్జాకు జగన్ ప్రయత్నం**

విభజనవల్ల రాష్ట్రానికి జరిగిన నష్టంకంటే, జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడం వల్లే రాష్ట్రం ఎక్కువగా నష్టపోయిందని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇలాంటి అవినీతిపరుడు, నేరచరిత్ర ఉన్నవాడు, అసమర్థుడైన ముఖ్యమంత్రిని తానెప్పుడూ చూడలేదన్నారు. గుడివాడ లో శుక్రవారం జరిగిన పాస్టర్ల సమావేశంలో చంద్రబాబు ప్రసంగించారు. పాస్టర్లు ఎలాగైతే స్వ చ్ఛందంగా సేవాభావంతో పనిచేస్తున్నారో, అదేభావనతో విశాఖపట్నంలో మూర్తి గీతం విద్యాసంస్థల్నిస్థాపించారు. దేశంమెచ్చిన గీతం విద్యాసంస్థలపై జగన్ విద్వేషంతో దాడులు చేస్తున్నాడు. రాత్రికిరాత్రి జేసీబిలు పంపి, భవనాల్ని VIలో

## వీడియో బయటపెట్టండి. లేదా దళితులకు సారీ చెప్పండి!

**సాక్షి అధినేత భారతీ రెడ్డికి యువనేత లోకేష్ సవాల్**

**అంబేద్కర్ జయంతి సాక్షిగా దళితులకు అవమానం**

**వైసిపి సైకోల్లారా... నన్ను కెలికితే మీకు కన్నీళ్లే!**

**అవినీతి గురించి మాట్లాడితే అల్టిమేటమ్ ఇస్తారా?**

**రాష్ట్రం పేదరికంలో ఉంటే జగన్ మాత్రం రిచ్**

**ముందు నోటీసులు... ఆపైన సెటిల్ మెంట్లు!**

**ప్యాపిలి బహిరంగసభలో టిడిపి యువనేత లోకేష్**



అంబేద్కర్ జయంత సందర్భంగా సాక్షి పత్రిక, ఛానెల్, వైసిపి నాయకులు, సాక్షి యజమాని భారతి రెడ్డి దళితుల్ని అవమానపర్చారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్యాపిలి బహిరంగసభలో లోకేష్ మాట్లాడుతూ జగన్ దళితులకు పీకింది, పొడిసింది ఏమి లేదు అని ఎస్సీల సమావేశంలో అంటే ఆ వీడియో ని ఫేక్ ఎడిట్ చేసి హడావిడి చేస్తున్నారు. 10 ఏళ్ల నుండి సాక్షిలో నాపై అనేక అసత్య వార్తలు రాస్తున్నారు. నేను వైసిపి నేతలకు, భారతి రెడ్డికి ఛాలెంజ్ చేస్తున్నా. వాళ్ళు రాసిన వార్తకి సంభందించిన అసలైన వీడియో విడుదల చెయ్యాలి లేకపోతే దళితులకు క్షమాపణ చెప్పాలి. నేను ఇప్పటికే అసలైన వీడియో మీడియాకి విడుదల చేశాను. దళితుల్ని చంపుతున్న వైసిపి నేతలు నేను అవమానించానని మాట్లాడటం విడ్డూరంగా ఉంది అని లోకేష్ పేర్కొన్నారు. అవినీతి గురించి III,IVలో



మంత్రులకు తిట్టడంలో ట్రయినింగు ఇచ్చాం బానే వుంది, ఇప్పుడు వాళ్ళు ఆగమన్నా ఆగటం లేదు, అందులోనే చాలా ఆనందం పొందుతున్నారంట! కంటిన్యూ చేస్తారట!

## పదేళ్ళు కష్టపడితే రాష్ట్రంలో పేదరికమే వుండదు

**అంబేద్కర్ జయంత్యోత్సవాలలో చంద్రబాబు**



- పేదల ఆర్థికాభివృద్ధికి టిడిపి కృషి
- భాగస్వాములు కావాలని ప్రవాసులకు పిలుపు
- సంపద సృష్టి టిడిపికే సాధ్యం
- అంబేద్కర్ కలను నిజం చేసిన ఎన్టీఆర్
- జగన్ హయాంలో దళితులపై దాడులు

రానున్న టీడీపీ ప్రభుత్వం జన్మభూమి స్ఫూర్తితో పేదల ఆర్థికాభివృద్ధి కోసం పనిచేస్తుంది. ఆ మహత్తర కార్యక్రమంలో దేశ విదేశాల్లో ఉన్నతస్థానాల్లో ఉన్న తెలుగువారు, భాగస్వాములు కావాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. దానంగా డబ్బులివ్వ కుండా తెలివితేటలు, చేయూతతో వారిని పైకి తీసుకురావడానికి 10 ఏళ్లుపనిచేస్తే రాష్ట్రంలో పేదరికమే ఉండదని చెప్పారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ Vలో

# 900 కి.మీ. మైలురాయిని అధిగమించిన యువగళం పాదయాత్ర

గుండాల ప్రాజెక్టు నిర్మాణానికి యువనేత లోకేష్ శిలాఫలకం - డోన్ నియోజకవర్గంలో హోరెత్తిన యువగళం - అడుగడుగునా యువనేతకు జన నీరాజనం, ఘనస్వాగతం







యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం 70వరోజు పాదయాత్ర డోన్ నియోజకవర్గం ప్యాపిలిలో 900 కి.మీ. మైలురాయిని చేరుకుంది. ప్యాపిలి బిసి కాలనీలో యువగళం 900 కి.మీ. మైలురాయిని చేరుకున్న సందర్భంగా ఆలూరు, పత్తికొండ, డోన్, బనగానపల్లె నియోజకవర్గాల ప్రజలకు తాగు, సాగు నీరందించే గుండాల ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని యువనేత హామీ ఇచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని ప్రకటించిన యువనేత... ఇందుకు గుర్తుగా ప్యాపిలి వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గుడిపాడు క్యాంప్ సైట్ నుంచి 70వరోజు పాదయాత్ర అభిమానుల కేరింతల నడుమ శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. పాదయాత్ర ప్రారంభానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



దారిపొడవునా జనం యువనేతకు నీరాజనాలు పలికారు. మార్గమధ్యంలో ఉద్యానవన, వేరుశెనగ రైతుల వద్దకు వారి సమస్యలు తెలుసుకున్నారు. మార్గమధ్యంలో యాదవులు, మామిడి రైతులు యువనేతను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. మధ్యాహ్నం భోజన విరామానంతరం ప్యాపిలిలో స్థానిక మహిళలు, వృద్ధులు, యువకులు లోకేష్ ను చూసేందుకు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చారు. అందరినీ ఆప్యాయంగా పలకరించిన యువనేత వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్యాపిలి శివార్లలో నిర్వహించిన బహిరంగసభకు జనం పోటెత్తారు.

**టిడిపి ప్రభుత్వానికి రుణపడి ఉంటా!**

**-పి.చిన్నసుంకన్న, సంజీవపురం, ప్యాపిలి మండలం**

నేను 9 ఏళ్ల క్రితం మామిడి సాగు ప్రారంభించా. నాకు చంద్రబాబు సీఎంగా ఉన్న 2018 సంవత్సరంలో సమగ్ర



ఉద్యాన అభివృద్ధి మిషన్ కింద మామిడి ప్యాక్ హౌస్ సబ్సిడీలో వచ్చింది. దాని మొత్తం విలువ రూ.4.10 లక్షలు కాగా ప్రభుత్వం నుండి రూ.2 లక్షల రాయితీ వచ్చింది. 2018 నవంబర్ చివరి వారంలో నిర్మాణం మొదలు పెట్టి..2019 ఫిబ్రవరిలో పూర్తైంది. మామిడి కాయలు కోత కోసిన ప్రతిసారీ ఈ హౌస్ లోనే ప్యాకింగ్ చేస్తున్నాం. ఈ హౌస్ లేనప్పుడు రూ.5వేలు అద్దె చెల్లించి, ప్యాకింగ్ చేసేవాళ్లం. హౌస్ లేనప్పుడు చెట్లకింద కాయలు ఉంచేవాళ్లం. ప్యాకింగ్ హౌస్ నిర్మించాక ధరల్లేని సమయంలోనూ సుమారు 15 రోజుల పాటు మా వద్దే ఉంచుకునే సౌకర్యం ఉంది. డ్రిప్, పైపులు కూడా నాకు టీడీపీ ప్రభుత్వంలో వచ్చాయి. టీడీపీ ప్రభుత్వానికి రుణపడి ఉంటా.

**ఆరు నెలలు పనిచేస్తే..ఆరు నెలలు ఇంటి వద్దే ఉంటా**

**-ఎమ్.మద్దిలేటి, రాచర్ల**

నేను కెసీపీ అగ్రిటెక్ లో మార్కెటింగ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తా, అందులో ఆరు నెలలు ఉద్యోగం చేస్తే..మరో ఆరు నెలలు ఖాళీగా ఉండాల్సిందే. ఆ ఆరు నెలలు కూడా ప్రకాశం, గుంటూరు జిల్లా వెళ్లి పనిచేయాల్సి వస్తోంది. కంపెనీ ఇచ్చే రూ.20 వేలల్లో సగం ఖర్చులకే సరిపోతున్నాయి. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే మాలాంటి వారికి ఇబ్బందులు తప్పుతాయి. టిడిపి ప్రభుత్వం వచ్చాక స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోండి.

**జీతాలు పెంచాలని అడిగితే వైసీపీ నేతలతో బెదిరిస్తున్నారు**

**-బి.వెంకటేశ్వర్లు, ప్యాపిలి.**

ఓ ప్రైవేట్ సిమెంట్ పరిశ్రమలో పనిచేస్తున్నా, 15 ఏళ్ల క్రితం సిమెంట్ కంపెనీకి మాకున్న 3 ఎకరాల భూమిని ఇచ్చాం. కానీ దానికి పరిహారం రాలేదు. అదే కంపెనీలో



నెలకు రూ.12 తీసుకుంటూ రామిల్ విభాగంలో పని చేస్తా. మాకు జీతాలు పెంచడం లేదు. అడిగితే స్థానికంగా ఉన్న వైసీపీ నేతలతో బెదిరిస్తున్నారు. మంత్రి బుగ్గనకు నెలకు రూ.30 లక్షలను ఆ కంపెనీ ముడుపులు పంపిస్తోంది. ఆయన ముడుపుల కోసం మా కడుపులు కొట్టడం ఎంత వరకు సమంజసం?









చైతన్యరథం

# వైసీపీ సైతాన్‌ను పారద్రోలండి

















(మొదటిపేజి తరువాయి)

ఇడుపులపాయలో సొరంగంలో దాచిపెడుతున్నాడేమో అని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలోని ప్రజలంతా పేదవారు గా ఉండాలనేది జగన్ సంకల్పంలా కనిపిస్తున్నదన్నారు. అందుకే సంక్షేమం పేరుతో బటన్ నొక్కి రూ.10 లు ఇచ్చి రూ. 100 బొక్కుడు కు పాల్పడుతున్నాడని చంద్రబాబు విమర్శించారు. తెలుగు ప్రజలు ప్రపంచమంతా బాగుంటే ఆంధ్రప్రదేశ్ లో మాత్రం సైకో చేతిలో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎపి లో అసలు పరిపాలన వున్నదా? అవినీతి, అసమర్థ, దద్దమ్మ పాలన అంటూ ధ్వజమెత్తారు. నూజివీడులో ప్రజాచైతన్యం చూస్తుంటే వచ్చే ఎన్నికలలో వైసీపీకి డిపాజిట్ కు సైతం రావనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో పేదల బతుకులు అన్నీ చితికి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బటన్ బొక్కుడు ద్వారా జగన్ ఆదాయం రూ. 2 లక్షల కోట్లు, ప్రజల మీద పన్నుల భారం వేయటం ద్వారా రూ.5లక్షల కోట్లు, అప్పుల భారం రూ. 10 లక్షల కోట్లు అని వివరించారు. ఇంతచేసినా రాష్ట్రంలోని ప్రతి మనిషి పైనా రూ. 2లక్షలు అప్పు వుందన్నారు. ఈ డబ్బంతా ఎటు పోతున్నది అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని దొంగల ముఠా తరహాలో దోచుకు తింటున్నారని ఆరోపించారు. ఈ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ' క్విట్ జగన్ - సేవ్ ఆంధ్రప్రదేశ్ ' అనే నినాదంతో అందరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.



**ఎక్స్ పైరి తేదీ దగ్గర పడింది**

రాష్ట్రంలో జగన్ ప్రభుత్వానికి ఎక్స్ పైరీ తేదీ దగ్గరపడింది అని చంద్రబాబు చెప్పారు. మరో 6 నెలలు మాత్రమేనన్నారు. ఈ శనిగ్రహం రాష్ట్రాన్ని ఎప్పుడు వదలి పోతుందా? అని ప్రజలంతా ఎదురు చూస్తున్నారని చెప్పారు. వివేకా ను చంపేసి నాటకాలు ఆడారని చంద్రబాబు విమర్శించారు. తిరుమలలో పింక్ డైమండ్ తానే కాజేసారని అన్నారని చంద్రబాబు పేర్కొన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక అసలు డైమండే లేదన్నారు అని చెప్పారు. దానిపై తాను రూ. 100 కోట్లకు పరువునష్టం దావా వేసి ప్రయివేటు కేసు నడిపిస్తున్నట్టు తెలిపారు. వారందరినీ బోను ఎక్కించేవరకు వదిలేది లేదు అని హెచ్చరించారు.

ఎపి లో ఏమున్నది? అని తెలంగాణ నేతలు మాట్లాడుతున్నారు. ఎపిలో రోడ్లు కూడా లేవని అంటున్నారు. ఎపి గురించి అలా మాట్లాడుతుంటే బాధనిపించటం లేదా? అని ప్రశ్నించారు. విశాఖలో రామానాయుడు స్టూడియో భూములను కొట్టేశారు. భూములను, ఆస్తులను అడ్డగోలుగా రాయించుకుంటు న్నారు అని ఆరోపించారు. జగన్ ది ధనబలం అయితే టిడిపిది ప్రజాబలం అని ఆయన పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే అవినీతి పర్వం**

నూజివీడులో ఎమ్మెల్యే అవినీతి పర్వాన్ని కొనసాగిస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. విద్యుత్ బిల్లులు అధికంగా వచ్చాయనే సాకుతో పెన్షన్ లు నిలిపివేయటం ఏమిటని ప్రశ్నించారు. టిడిపి అధికారం లోకి రాగానే నూజివీడు మామిడి మంచి ధర కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలందరూ సమిష్టిగా కృషి చేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.



గుడివాడలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేస్తున్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు

# వీడియో బయటపెట్టండి.. లేదా దళితులకు సారీ చెప్పండి!

(మొదటిపేజి తరువాయి)

మాట్లాడకూడదని వైసిపి ఎమ్మెల్యేలు నాకు అల్టిమేటం జారీచేస్తున్నారు. వెయ్యి మంది పోలీసుల్ని పంపిన జగనే నన్ను అడ్డుకోలేకపోయాడు. మీరెంత? వైసిపి సైకోలకు ఒకటే చెబుతున్నా నన్ను కెలికితే మీకు కన్నీరే మిగులుతుందని హెచ్చరించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ప్యాపిలిలో నిర్వహించిన బహిరంగసభలో లోకేష్ మాట్లాడుతూ భయం నా బయోడేటాలో లేదు బ్రదర్స్. జగన్ ప్రిజనరీ, మీ లోకేష్ ఒక వారియర్. నేను ముందుగానే చెప్పా. సజావుగా సాగనిస్తే పాదయాత్ర. లేదంటే దండయాత్ర అని. జగన్ పరిపాలనలో రాష్ట్రం పేద. ఆయన మాత్రం రిచ్. అభివృద్ధి లో ఏపీ లాస్ట్ కానీ జగన్ రిచెస్ట్ సీఎం ఇన్ ఇండియా. ఓటేసిన ప్రజల బ్రతుకులు మారలేదు కానీ జగన్ దేశంలోనే రిచ్ సీఎం అయ్యాడు. 30 మంది సీఎంలకు వెయ్యి కోట్ల ఆస్తి ఉంటే అందులో ఒక్క జగన్ కే 51 శాతం అంటే రూ.510 కోట్ల ఆస్తి ఉంది. మిగిలిన 29 మంది సీఎంల ఆస్తి కలిపితే రూ.500 కోట్లే. జగన్ పాలనలో రాష్ట్ర ఆస్తి, ప్రజల ఆస్తి కరిగిపోతుంటే జగన్ ఆస్తి మాత్రం పెరిగిపోతుంది. అందుకే జగన్ మోహన్ పేరు మార్చా ఆయన రిచ్ మోహన్. నాలుగేళ్లుగా జగన్ రాజారెడ్డి రాజ్యాంగం పొగరు చూపించాడు. యువగళం పాదయాత్రతో అంబేద్కర్ రాజ్యాంగం పవర్ ఏంటో మనం చూపించాం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు కొట్టిన దెబ్బకి తాడేపల్లి ప్యాలస్ టీవీలు పగిలిపోయాయి అని లోకేష్ వెల్లడించారు.

**మహామహులు ఏలిన నేల డోన్**

డోన్ దద్దరిల్లింది. డోన్ దెబ్బకి వైసిపి నాయకుల దిమ్మతిరిగిపోతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రిగా పనిచేసిన నీలం సంజీవ రెడ్డి గారు 1962 లో డోన్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నవ్యాంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన కేఈ కృష్ణమూర్తి డోన్ నుండే ఎమ్మెల్యేలుగా గెలిచారు. మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి, గుండాల చెన్ కేశవస్వామి పుణ్యక్షేత్రాలు ఉన్న నేల ఈ డోన్. ఎంతో గొప్ప చరిత్ర ఉన్న డోన్ నేలపై నడవడం నాఅదృష్టం.అంబేద్కర్ జయంతి సంధర్భంగా ఆయనకి నివాళులర్పిస్తున్నానన్నారు. పేదవాడు ఎప్పుడూ పేదరికంలో ఉండాలి అనేది రిచ్ మోహన్ కోరిక. దానికి చక్కటి ఉదాహరణ సెంటు స్థలం స్కామ్. భూమి కొనుగోలు అంటూ పేదల పేరుతో కోట్లు కొట్టేసారు. ఆ భూమిని చదును చెయ్యడం, ఇళ్ల నిర్మాణం అంటూ వేల కోట్ల అక్రమాలకు పాల్పడ్డారు. ముందు ఇళ్లు ఫ్రీ గా కట్టి ఇస్తాం అన్నారు. ఇప్పుడు ఇల్లు కట్టక పోతే పట్టా వెన్నకి తీసుకుంటాం అని బెదిరిస్తున్నారు. పేదవాళ్ళు అధిక వడ్డీలకు అప్పులు తెస్తున్నారు. ఈయన పెంచిన ఇసుక, సిమెంట్ ధరలతో ఇంటి నిర్మాణం కోసం 6 నుండి 10 లక్షల ఖర్చు అవుతుంది. అంటే పేదలు జీవితాంతం పేదరికంలో ఉండాల్సిందే అని వివరించారు.

**రిచ్ మోహన్ ఫిటింగ్ & కటింగ్ మాస్టర్**

రిచ్ మోహన్ ఒక ఫిట్టింగ్ మాస్టర్ ఆయన ప్రజలకు ఎలా ఫిట్టింగ్ పెడతాడో మీకు చెబుతా. రిచ్ మోహన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు. చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. రిచ్ మోహన్ ఒక కటింగ్ మాస్టర్ ఎలాగో చెప్పాలా? అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు కట్ చేసింది జగన్ అని వివరించారు.

**యువతకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?**

ఉద్యోగాలు ఇస్తే ఎక్కడ యువత రిచ్ అయిపోతారో అని రిచ్ మోహన్ భయం. అందుకే ఇచ్చిన హామీలు ఏమి నెరవేర్చలేదు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6.500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. ఖైదీలకు 2 వేల రూపాయల మెస్ ఛార్జీలు ఇస్తుంటే, విద్యార్థులకు మాత్రం వెయ్యి రూపాయలు మాత్రమే ఇస్తున్నాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. జగన్ విశాఖ, అనంతపురం, గుంటూరు లో మూసేసిన స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించడంతో పాటు అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

**ధనదాహంతో తాళిబొట్లు తెంచేస్తున్నాడు**

రిచ్ మోహన్ ధన దాహం ఇంకా తీరలేదు అందుకే మహిళల తాళిబొట్లు కూడా కొట్టేస్తున్నాడు. మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నాడు. మహిళల తాళిబొట్లు తాకట్టు పెట్టి 25వేల కోట్లు అప్పు తెచ్చాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చాకా పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం అని చెప్పారు.

రిచ్ మోహన్ రైతుల్ని కూడా దోచేస్తున్నాడు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, నకిలీ పురుగుల మందులు అన్ని జగన్ బ్రాండ్లే. రిచ్ మోహన్ పరిపాలనలో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమ లో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు...,మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లుఅని లోకేష్ హెచ్చరించారు. రిచ్ మోహన్ ఉద్యోగస్తులు దాచుకున్న డబ్బు కూడా కొట్టేస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ. డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. మీకు తెలియకుండా మీ వస్తువు దొంగిలిస్తే దొంగ అంటాం. ఏకంగా పోలీసుల డబ్బులే కొట్టేసాడు స్టిక్కర్ మోహన్. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడుఅని ఆరోపించారు.

**బిసిలను చావుదెబ్బతీశాడు**

బీసీలను చావుదెబ్బ తీసాడు రిచ్ మోహన్. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు.బీసీలకు శాశ్వత కుల ధృవ పత్రాలు అందిస్తాం. బీసీలమని ఆరు నెలలకోసారి కుల ధృవపత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి లేకుండా చేస్తాం. మొబైల్ లో ఒక్క బటన్ నొక్కగానే ఇంటికి బిసి కుల ధృవ పత్రాలు వచ్చే ఎర్పాటు చేస్తాం.అవి శాశ్వత కుల ధృవ పత్రాలు గా ఉపయోగపడేలా చట్టం లో మార్పులు తీసుకొస్తాం. దామాషా ప్రకారం బీసీ ఉపకులాలకు నిధులు, రుణాలు ఇస్తాం అని లోకేష్ వెల్లడించారు.

**జగన్ పాలనలో దళితులపై దమనకాండ**

దళితుల పై వైసిపి పాలనలో దమనకాండ కొనసాగుతూనే ఉంది. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఇసుక అక్రమాలను



ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు. మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు. జగన్ లిక్కర్ స్కామ్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ కి చంపేసారు. పెద్దిరెడ్డి అవినీతి పై పోరాడినందుకు జడ్జ్ రామకృష్ణ ని హింసించారు. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికీ శిక్ష పడిందా? సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి సన్మానం చేసి ఊరేగిందారు. వైసిపి పాలనలో దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చారు అని ఆరోపించారు.

**మైనారిటీలనూ మోసగించిన జగన్**

మైనార్టీ సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు. మైనారిటీలను వైసిపి ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది. దుల్హన్, రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడు. మసీదు, ఈద్గా, ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. జగన్ రెడ్డి సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలు లో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లికి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఆనాడు బిజేపీ తో పొత్తు ఉన్నా మైనార్టీల పై ఒక్క దాడి జరగలేదు. ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆపలేదుఅని లోకేష్ వివరించారు.

**రెడ్డిసోదరులు కూడా ఆలోచించాలి**

డోన్ లో ఉన్న రెడ్డి సోదరులు కూడా ఒక్క సారి ఆలోచించండి. మీరు జగన్ ని గెలిపించడం కోసం ఆస్తులు అమ్ముకున్నారు. ఇప్పుడు మీకు కనీస గౌరవం ఉందా? కేవలం పెద్దిరెడ్డి, సజ్జల రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డి తప్ప మిగిలిన రెడ్లు ఎవరైనా బాగుపడ్డారా? ఎంతో మంది గొప్ప వ్యక్తులు ఎమ్మెల్యేలుగా ఉన్న డోన్ కి ఇప్పుడు ఒక అసమర్ధ ఎమ్మెల్యే ఉన్నారు. అసెంబ్లీ లో ఆయన చెప్పిన అన్ని గాలి కథలు ఎవరూ చెప్పి ఉండరు. ఆర్థికశాఖ మంత్రి నియోజకవర్గం అంటే ఎలా ఉండాలి? అభివృద్ధిలో డోన్ నంబర్1 గా ఉండాలి. కానీ డోన్ పరిస్థితి చూస్తే నాకు బాధేస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు.

**డోన్ లో అభివృద్ధి నిల్లు... అవినీతి ఫుల్లు!**

మీ ఎమ్మెల్యే గారి పేరు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి. డోన్ లో అభివృద్ధి నిల్లు. అవినీతి ఫుల్లు. ఈయన నియోజకవర్గంలో ఉండేది తక్కువ. ఢిల్లీలో ఉండేది ఎక్కువ ఎందుకో తెలుసా అప్పు కోసం. అందుకే ఈయనకు అప్పుల అప్పారావు అని పేరు పెట్టా. అప్పుల అప్పారావు అవినీతిలో మాత్రం తోపు. నియోజకవర్గంలో ఇసుక, మట్టి, గనులు ఏమి వదలడం లేదు. ఆఖరికి కరోనాని కూడా క్యాష్ గా మార్చుకున్నారు మన అప్పుల అప్పారావు. డోన్ నియోజకవర్గాన్ని కేకు ముక్కల్లా కోసి తన బంధువులకు పంచేసారు. ఇసుక ఒకరికి, మట్టి ఒకరికి, మైన్స్ ఒకరికి అని లోకేష్ ఆరోపించారు.

**బుగ్గన గారి దోపిడీ స్టయిలే వేరు**

దోపిడీ లో ఈయన స్టయిల్ వేరు. ఇక్కడ ఉండే క్రషర్లు, మైన్ల యజమానులకు భారీగా

IVలో

# జనప్రవాహంలా సాగిన చంద్రన్న రోడ్ షో





## వి ఆర్ ఎ ల సమస్యలు పరిష్కరిస్తాం

### - నారా లోకేష్ హామీ

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం డోన్ నియోజకవర్గంలో విఆర్ఎ సంఘం ప్రతినిధులు కలిసి సమస్యలు విన్నవించారు. రాష్ట్రవ్యాప్తంగా 25వేలమంది విఆర్ఎలు రెవిన్యూ శాఖలో దశాబ్ధాలుగా సేవలంది స్తున్నాం. సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నా మాకు పేస్కేలు అమలుచేయడం లేదు. విఆర్ఎలకు కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలి. నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్ఎలుగా నియమించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్రంలో అన్నిరకాల ఉద్యోగులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇబ్బందుల పాల్జేస్తోంది. ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా పనిచేస్తూ సేవలందిస్తున్న విఆర్ఎల న్యాయమైన డిమాండ్లకు టీడిపి మద్దతు ఇస్తుంది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విఆర్ఎల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారు.



### వీధులన్నీ పసుపు మయం
### ప్రతిధ్వనించిన జయహో చంద్రన్న నినాదం
### అడుగడుగునా బ్రహ్మరథం
### హనుమాన్ జంక్షన్‌లో ఇసుకేస్తే రాలనంతగా జనం

(మొదటిపేజి తరువాయి)

స్పందన లభించింది. నూజివీడులో శుక్రవారం జరిగిన రోడ్ షో జనకెరటం ఎగసిపడింది. గుడివాడ నుంచి నూజివీడు వరకు జరిగిన రోడ్ షో జనప్రవాహంలా సాగింది. దారిపొడవునా రహదారులన్నీ పసుపు మయం అయ్యాయి. ప్రధానంగా హనుమాన్ జంక్షన్ కూడలి లో ఇసుకేస్తే రాలనంతగా జనం హాజరయ్యారు. ఆ కూడలిలో వున్న శ్రీహనుమాన్ దేవాలయంలో చంద్రబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇటీవలే గన్నవరం సంఘటన నేపథ్యంలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన తెలుగు మహిళ నాయకురాలు మూల్పూరి సాయి కల్యాణి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చంద్రబాబు రోడ్ షో లో భారీ సంఖ్యలో వాహన శ్రేణి అనుసరించింది. రోడ్ షోలో పాల్గొన్న జనసందోహాన్ని అదుపు చేయటం కష్టసాధ్యమయింది. మార్గమధ్యంలో పలు చోట్ల భారీ క్రేన్ ల సహాయంతో చంద్రబాబుకు గజమాలలతో స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు ఇచ్చారు. యువకులు ఇనుమడించిన ఉత్సాహంతో పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ రోడ్ షో లో పాల్గొన్నారు. జయహో చంద్రన్న అనే నినాదంతో గుడివాడ నుంచి నూజివీడు వరకు పరిసరాలన్నీ ప్రతిధ్వనించాయి.

## యువగళంలో 9వ మైలురాయి

(మొదటిపేజి తరువాయి)

పత్తికొండ, డోన్, బనగానపల్లె నియోజకవర్గాల ప్రజలకు తాగు, సాగు నీరందించే గుండాల ప్రాజెక్టు నిర్మాణం చేపడతాం అని లోకేష్ హామీ ఇచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం అంటూ ఇచ్చిన హామీకి గుర్తుగా ప్యాపిలి వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రతి వంద కిలోమీటర్లకు శాశ్వత ప్రయోజనాన్ని చేకూర్చే హామీ ఇచ్చి అందుకు గుర్తుగా శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న విషయం తెలిసిందే. ఆ క్రమంలోనే ప్యాపిలి బిసి కాలనీలో 9వ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

# వీడియో బయటపెట్టండి.. లేదా దళితులకు సారీ చెప్పండి!

(III తరువాయి)

పెనాల్టీలు వేస్తారు. తరువాత ఈయన మనుషులు రంగంలోకి దిగి సెటిల్మెంట్ అంటూ డబ్బులు కొట్టేస్తున్నారు. కరోనా టైంలో సహాయనిధి అంటూ మైన్స్ యజమానుల నుండి డబ్బులు వసూలు చేసి మింగేసారు మన అప్పుల అప్పారావు. డోన్ నియోజకవర్గంలో అక్రమ ఇసుక, మట్టి రవాణా మొత్తం అప్పుల అప్పారావు మేనల్లుడు గజేంద్రరెడ్డికి అప్పగించారు. ఒక ట్రాక్టర్ ఇసుక రూ.6000, టిప్పర్ రూ.25000 వరకూ అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. కరోనాని కూడా క్యాష్ చేసుకుంది అప్పుల అప్పారావు కుటుంబం. ఈయన అన్న బుగ్గన హరినాథ్ రెడ్డి ఎండిగా ఉన్న కంపెనీ నుండి ప్రభుత్వం పీపీఏ కిట్లు కొనుగోలు చేసింది. ఈ కాంట్రాక్టులో కోట్లు కొట్టేసారు. ప్యాపిలి మండలం బూరుగుల గ్రామంలో సర్వే నంబర్ 870 లో దాదాపు 500 ఎకరాలు కాజేశారు మన అప్పుల అప్పారావు అనుచరులు. డోన్ రూరల్ మండలం కమలాపురం గ్రామానికి చెందిన అర్జున్ రెడ్డికి చెందిన 5 కోట్లు విలువ చేసే భూమిని గజేంద్ర రెడ్డి కబ్జా చేసారు. బేతంచెర్ల టౌన్ లో సర్వే నెం.123 వంక పోరంపోగు స్థలం కబ్జా చేసి బిల్డింగులు కట్టేసారు వైసిపి నేతలు. బేతంచెర్ల మండలం, గోర్లగుట్ట గ్రామంలో దేవుని మాన్యం భూములు 26 ఎకరాలు కొట్టేయడానికి స్కెచ్ వేశారు. 15 మంది బినామీల పేర్లతో ఓర్వకల్లు ఏరియాలో లీజులు పొంది అక్రమ మైనింగ్ చేస్తున్నారు అని ఆరోపించారు.

**డోన్ లో యథేచ్ఛగా గంజాయి, మద్యం**

డోన్ పట్టణంలో మట్కా అక్రమ మద్యం, గంజాయి విచ్చలవిడిగా ఏరులై పారుతోంది. ఈ దందా వెనుక ఉంది అప్పుల అప్పారావు అనుచరులే. ఒక మహిళా న్యాయవాది ఆటోలో వెళ్తుంటే గంజాయి మత్తు లో ఉన్న బ్లేడ్ బ్యాచ్ ఆమెని బెదిరించారు. అంటే ఇక్కడ ఎంత ఘోరమైన పరిస్థితులు ఉన్నాయో అర్ధం చేసుకోవచ్చు. అప్పుల అప్పారావు ప్రధాన అనుచరులైన కౌన్సిలర్ దినేష్, ప్రసాద్ కర్ణాటక నుండి మద్యం తెచ్చి ఇక్కడ అమ్ముతున్నారు. సొంత పార్టీ నాయకులకు కూడా రక్షణ లేదు. వైసిపి నాయకుడు నాగార్జునరావుకి చెందిన 3 ఎకరాల భూమిని కబ్జా చేసారు అప్పుల అప్పారావు అనుచరులు. రాప్తాడు ఏరియాలో ఇండస్ట్రియల్ హబ్ దగ్గర బినామీ పేర్లతో 300 ఎకరాలు కొన్నారు. ఆఖరికి పక్క రాష్ట్రం కర్ణాటక బాగల్కోట ఏరియాలో అక్రమ మైనింగ్ చేస్తుంది ఈ అప్పుల అప్పారావు ఫ్యామిలీ. వైసిపి మైనింగ్ మాఫియా రెచ్చిపోతుంది. మైనింగ్ అక్రమాల పై పోరాడిన లద్దగిరి శ్రీను ని వైసిపి మైనింగ్ మాఫియా హత్య చేయించింది. ఇక్కడ జరుగుతున్న అక్రమ మైనింగ్ గురించి లోకాయుక్తా కూడా సీరియస్ అయ్యింది అంటే ఎంత దారుణ పరిస్తితి ఉందో అర్థం చేసుకోవచ్చుఅని లోకేష్ వివరించారు.

**పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?**

జగన్ పాదయాత్రలో డోన్ కి వచ్చినప్పుడు అనేక హామీలు ఇచ్చారు. డోన్ ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. మోడల్ నియోజకవర్గం దేవుడెరుగు. అస్సలు అభివృద్ధి జరగని నియోజకవర్గాల లిస్ట్ లో డోన్ ఒకటి. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం. హంద్రీనీవా జలాలతో డోన్ లో ఉన్న చెరువులు అన్ని నింపేస్తా అన్నాడు. నింపాడా? టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే హంద్రీనీవా జలాలు తీసుకొచ్చి ఇక్కడ చెరువులు నింపుతాం. నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం. డోన్ లోని రుద్రాక్షల గుట్ట ప్రాంతంలో 15 సంవత్సరాలకు పైగా అక్కడ నివాసం ఉంటున్న సుమారు 1000 పేద కుటుంబాలను ప్రభుత్వ ఆసుపత్రి కట్టే నెపంతో ఖాళీ చేయించడం జరిగింది. వారు నిరసన వ్యక్తం చేయగా ప్రత్యామ్నాయంగా వేరే చోట నివాస స్థలాలు ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకూ దాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు అని లోకేష్ పేర్కొన్నారు.

**డోన్ ను అభివృద్ధి చేసింది టిడిపినే**

డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది టీడిపి. సాగు, తాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసింది టిడిపి. గ్రామాల్లో సిసి రోడ్లు, పంచాయతీ భవనాలు, రోడ్లు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసింది టిడిపి. డోన్ నియోజకవర్గంలో మామిడి, అరటి రైతుల కష్టాలు నాకు తెలుసు. సబ్సిడీతో డ్రిప్, ప్యాక్ హౌస్ కోసం గతంలో ఇచ్చినట్టు 2 లక్షల ఆర్థిక సాయం అందిస్తాం. మైనింగ్, కలర్ స్టోన్ పాలిష్ ఫ్యాక్టరీల యజమానులు పడుతున్న ఇబ్బందులు నాకు తెలుసు. రాయల్టీ మూడు రెట్లు పెంచేసారు. కరెంట్ బిల్లు నాలుగు రెట్లు పెరిగింది. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని పన్నులు తగ్గించి ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు వచ్చేలా చేస్తాం. ప్యాపిలి మండలంలో 4 లైన్ రోడ్డు పనులు మొదలు పెట్టి ఆపేసారు ఆ పనులు మేము పూర్తి చేస్తాం. డోన్ లో పాలిటెక్నిక్ కళాశాల, ప్యాపిలి లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చెయ్యాలి అనే డిమాండ్ ఉంది. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే సానుకూల నిర్ణయం తీసుకుంటాం. నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకొచ్చి పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తాం. అప్పుల అప్పారావు చాలా తప్పులు చేసారు. టిడిపి నాయకులను వేధించారు. కార్యకర్తలపై కేసులు పెట్టారు. జైలుకి పంపారు. నేను ఊరుకోను అప్పుల అప్పారావు అండ్ గ్యాంగ్ కి సరైన ట్రీట్మెంట్ ఇస్తా. మా నాయకులు, కార్యకర్తల జోలికి వచ్చిన అందరికి చుక్కలు చూపించడం ఖాయం. వడ్డీతో సహా చెల్లిస్తా అని హెచ్చరించారు.

# పదేళ్ళు కష్టపడితే రాష్ట్రంలో పేదరికమే వుండదు




(మొదటిపేజి తరువాయి)

జయంతి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గుడివాడలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు. పేదలు ఆర్థికంగా పేదరికంలో ఉండొచ్చుకానీ. శక్తిసామర్థ్యాలు తెలివితేటల్లో పేదలు కారు. ఎస్సీలు ఎవరికీ తీసిపోరు అనడానికి కే.ఆర్.నారాయణన్, ప్రతిభాభారతి, బాలయోగి వంటివారే నిదర్శనం. తెలుగుదేశంపార్టీ ఎప్పుడూ భావితరాలకు ఏది అవసరమో దాని గురించే ఆలోచిస్తుంది. తెలుగుదేశంపార్టీ తెలుగుజాతికోసం, తెలుగుభాష కోసం, పేదలకోసమే పనిచేస్తుంది. పేదరికంలేని సమాజమే తెలుగుదేశం లక్ష్యం. అంబేద్కర్ మహాశయుడి స్ఫూర్తితో, ఎన్టీఆర్ బాటలో తెలుగుదేశంపార్టీ పేదల సేవలోనే తరిస్తుంది అని చంద్రబాబు వెల్లడించారు. పేదల్లోని ఆర్థికఅసమానతలు రూపుమాపేందుకు తెలుగుదేశంపార్టీ కృషిచేస్తుంది. డబ్బులున్నవారు సమాజంలో రాణిస్తారు...ముందుకెళ్తారు. పేదలు, మరీముఖ్యంగా నిరుపేదల్లో ఆనందంచూడటమే తెలుగుదేశంపార్టీకి సార్థకత అని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ ఆలోచనలు ఆచరణలో నిజంచేయాలన్నా, ఆ మహానుభావుడు రాసిన రాజ్యాంగం సమర్థవంతంగా అమలుకావాలంటే. దానిఫలితాలు చివరివ్యక్తికి అందాలి. అప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుంది. అంబేద్కర్ 132వ జయంతితోపాటు, ఎన్టీఆర్ శతజయంతి జరుపుకోవడం అరుదైన అనుభవం. నిజంగా తెలుగుజాతి సంతోషించాల్సిన విషయమన్నారు. పేదలకు అండగా ఉండేది, వారిని ఆదుకునేది తెలుగుదేశంపార్టీనే. అభివృద్ధిచేసి, ప్రజలసంపద సృష్టికి ఆలోచించేంది తెలుగుదేశంపార్టీనే. సంక్షేమంతో అన్నివర్గాలకు మేలుచేసేది తెలుగుదేశంమాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.

**అంబేద్కర్ చరిత్ర స్ఫూర్తిదాయకం**

మహానుభావుడు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ గురించి నేటి యువత తెలుసు కోవాలి. 132సంవత్సరాలకు ముందుపుట్టిన వ్యక్తిని దేవుడితో సమానంగా దేశంలోని ప్రజలంతా కొలుస్తున్నారు. ఆయనచరిత్ర నేటి యువతకు స్ఫూర్తినిచ్చేది. సాధారణ కుటుంబంలో పుట్టి. అసాధారణ శక్తిగా ఎదిగిన మహానుభావుడు అంబేద్కర్. ఆయన చరిత్రతోపాటు ప్రజాహితం కోసంపనిచేసిన గొప్పవాళ్ల గురించి యువత కచ్చితంగా తెలుసుకోవాలి . మహారాష్ట్రలో 1891 ఏప్రియల్ 14న అంబేద్కర్ గారు జన్మించారు అని చంద్రబాబు చెప్పారు. బడుగు బలహీనవర్గాలు దళితుల్ని ఆర్థికంగా, సామాజికంగా చైతన్యవంతుల్ని చేయడానికి, వారిలో ధైర్యం నూరిపోయడానికి, తాను అంబేద్కర్ మార్గాన్నే ఎంచు కొని, ఆయనచూపిన బాటలోనే నడిచానని స్వర్గీయ ఎన్టీఆర్ ఒక సందర్భంలో చెప్పారని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి, సమాజంలో చిన్నచూపుకు గురవుతున్న వర్గాలను ఆదుకోవడానికి వారికి అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించారు.

అంబేద్కర్ మహాశయుడు కేవలం ఎస్సీ, ఎస్టీవర్గాలకు చెందిన వాడనే దురభిప్రాయాన్ని వీడండి. అంబేద్కర్ ప్రజల మనిషి. భారతదేశఆస్తి. ఎక్కువమంది పేదలు ఎస్సీలు, ఎస్టీల్లో ఉన్నారని భావించే వారికోసం





రిజర్వేషన్లు తీసుకొచ్చారు అని వివరించారు. రాజ్యాంగం రాసిన తర్వాత అంబేద్కర్ నెహ్రూ కేబినెట్లో మంత్రిగా చేరారు. ఆ సమయంలో మహిళలకు ఆస్తిలో సమానహక్కుఇవ్వాలని ప్రతిపాదించారు. కానీ ఆనాడు ఆబిల్లు చట్టసభల్లో పాస్ కాలేదు. ఆనాటి అంబేద్కర్ కలను ఎన్టీఆర్ నిజం చేశారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించి, అంబేద్కర్ కు నిజమైన వారసుడిగా పేరుపొందారు. వారసులు అంటే మహాను భావు ల ఆశయాల్ని నిజంచేసి, వారిసిద్ధాంతాల్ని ఆచరణలో అమలుచేసేవారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ అయ్యాకే అంబేద్కర్ గారికి 'భారతరత్న' ఇప్పించారని చంద్రబాబు చెప్పారు. అంబేద్కర్ విగ్రహాన్ని పార్లమెంట్ లో ప్రతిష్టించేందుకు తెలుగుదేశంపార్టీ ఎనలేని కృషి చేసింది. పేదల్ని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకొచ్చేందుకు ఎన్టీ ఆర్ పాటుపడ్డారు. ఇళ్లనిర్మాణంలో నూటికి 50శాతం రిజర్వేషన్లు ఎస్సీ,ఎస్టీలకు అమలుచేసిన ఘనత నందమూరి తారకరామారావుదే. ఎస్సీఎస్టీలకు నాణ్యమైన ఉచితవిద్య అందించేందుకు రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలలతో సరికొత్త విద్యా వ్యవస్థకు శ్రీకారంచుట్టింది ఎన్టీఆరే అని వివరించారు.

ఎన్.డీ.ఏ కన్వీనర్ గా ఉన్నప్పుడు నేను కే.ఆర్.నారాయణన్ ను రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిపాదించి, ఆయన్ని గెలిపించేందుకు కృషిచేశాం. జీ.ఎం.సీ. బాలయోగిని లోక్ సభ స్పీకర్నిచేసింది తెలుగుదేశంపార్టీ. సమర్థుడైన కాకిమాధవరావుని చీఫ్ సెక్రటరీగా చేసింది తెలుగుదేశంపార్టీదే. మహేంద్రనాథ్ ను తొలిసారి రాష్ట్ర ఆర్థికమంత్రిని చేయడంతో పాటు, ప్రతిభాభారతిని శాసనసభస్పీకర్ గా నియమించింది తెలుగుదేశంపార్టీనే అని చంద్రబాబు చెప్పారు. అంటరానితనం నిర్మూలనకు టీడీపీప్రభుత్వం చేసిన కృషి మరేప్రభుత్వం చేయలేదు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి, సదరు కమిషన్ ఇచ్చిన 42 ప్రతిపాదనలు ఆమోదించి, దళితులపై వివక్ష చూపేవారిపై ఎస్సీఎస్టీ యాక్ట్ కింద కేసులునమోదుచేసి, జైళ్లకు పంపాము. 23 స్పెషల్ కోర్టులు పెట్టి అక్కడి కక్కడే శిక్షలు పడేలాచేసి, అంటరానితనం నిర్మూలనకు టీడీపీ ఎనలేని కృషిచేసింది అని చంద్రబాబు వివరించారు. 125 అడుగులు అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి, అమరావతిలోని స్మృతివనం నిర్మా ణానికి అంకురార్పణ చేశాం. టీడీపీప్రభుత్వం అమరావతిలో ప్రారంభించిన స్మృతివ నంప్రాజెక్ట్ ను ఈప్రభుత్వం పూర్తిగా అటకెక్కించింది. రివర్స్ పాలన వల్ల 15ఎకరాల్లో, రూ.100కోట్లతో నిర్మించతలపెట్టిన అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్ట్ కు జగన్ ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చింది అని ఆవేదన వ్యక్తం చేశారు.

**సబ్ ప్లాన్ ప్రకారమే ఎస్సీలకు నిధులు**

సబ్ ప్లాన్ ప్రకారం ఎస్సీలకు నిధులుకేటాయించాలి. ఆసొమ్మును వారిసంక్షేమానికే వినియోగించాలి. కానీ ఇప్పుడు రాష్ట్రంలో అది అమలవుతోందా? అని చంద్రబాబు ప్రశ్నించారు. చట్టపరంగా ఎస్సీలకు దక్కాల్సిన హక్కులు, న్యాయాన్నికూడా లేకుండాచేశారు. ఒక్కఛాన్స్ అని అధికారంలోకి వచ్చి, ఎస్సీలకు తీరనిద్రోహం చేసిన వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడు . ఎస్సీకుటుంబాల్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే. అందరినీ ఉన్నతవిద్యా వంతుల్ని చేసింది తెలుగుదేశంపార్టీనే. ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలుంటే. జగన్ అమ్మఒడి ఒక్కరికే ఇస్తూ, మరొకరి చదువుకు అడ్డుపడుతున్నాడు అని ఆరోపించారు. టీడీపీహాయాంలో ఎస్సీలకోసం 27 ప్రత్యేకపథకాలు అమలుచేశాం. జగన్ ముఖ్యమంత్రి కాగానే వాటన్నింటినీ రద్దుచేశాడు. ఆర్థికంగా వెనుకబడిన వారిని కులాలకు అతీతంగా ఆదుకుంటేనే ఆర్థిక అసమానతలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. రూ.33వేలకోట్ల సబ్ ప్లాన్ నిధుల్ని జగన్ ప్రభుత్వం రద్దుచేసింది. అంబేద్కర్ విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, కులాంతరవివాహం చేసుకునేవారికి ఇచ్చే ఆర్థిక ప్రోత్సాహం వంటివాటిని రద్దుచేశారు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీలకు 150యూనిట్ల ఉచితవిద్యుత్ అందించాను. దాన్నికూడా జగన్ రద్దుచేశాడు. 4ఏళ్లల్లో విద్యుత్ ఛార్జీలు దారుణంగాపెంచాడు. విద్యుత్ ఎక్కువ వాడుతున్నారని పింఛన్లు, రేషన్ కార్డులు తీసేస్తున్నాడు అని ఆరోపించారు. చరిత్రలో ఎప్పుడూలేని విధంగా జగన్ ప్రభుత్వంలోనే దళితులపై దాడులు ఎక్కువ య్యాయి. ఇలాంటి వ్యక్తులు పాలకులు అవుతారని అంబేద్కర్ కు తెలిసుంటే, రాజ్యాంగం రాసినప్పుడే జగన్ లాంటి వాళ్లు అధికారంలోకి రాకుండా చేసేవారు అని చెప్పారు.

డాక్టర్ సుధాకర్ చేసిన తప్పేంటి? మాస్క్ అడగడమే ఆయనచేసిన నేరమా? అని చంద్రబాబు ప్రశ్నించారు. సుధాకర్ హత్య ముమ్మాటికీ జగన్ ప్రభుత్వహత్యే. వైసీపీఎమ్మెల్సీ అనంతబాబు దళి తుడైన సుబ్రహ్మణ్యాన్ని చంపేసి, అతని మృతదేహాన్ని డోర్ డెలివరీచేశాడు. ఎంత అ అహంకారముంటే అనంతబాబు అపనిచేస్తాడు? దళితుణ్ణి చంపి జైలుకెళ్లిన సుబ్రహ్మణ్యానికి వైసీపీనేతలు సిగ్గులేకుండా ఘనస్వాగతాలు పలుకుతారా? అని విమర్శించారు. డాక్టర్ అచ్చెన్నను పైఅధికారులు వేధించడంతో అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దళితుడైన అచ్చెన్న ఆత్మహత్య చేసుకుంటే, ఈ ముఖ్యమంత్రి నోరెత్తలేదు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీలపై 6వేలకు పైగా దాడులు, వేధింపులు, అత్యాచారాలు, అఘాయి త్యాలు జరిగాయి. వీటన్నింటినీ చూశాక పాముతన పిల్లలను తానే తిన్నట్టు జగన్, అతని ప్రభుత్వం దళితుల్ని బలితీసుకుంటోంది అని చెప్పక తప్పదు అని చంద్రబాబు పేర్కొన్నారు.

చైతన్యరథం

# జగన్ వల్లే రాష్ట్రానికి ఎక్కువ నష్టం



(మొదటిపేజీ తరువాయి)
నేలమట్టం చేయిస్తున్నాడు. ఇదేనా చేయాల్సింది? అని ప్రశ్నించారు.
తులసివనంలాంటి గుడివాడలో గంజాయిమొక్క పుట్టింది. మేథావులుపుట్టిన నేలపై ఇలాంటి మేకవన్నెపులులు తిరుగుతున్నాయి. ప్రశ్నిస్తే ఏదైనా చేస్తారన్నభయం మీకుంటే ఏమీచేయలేరు. స్వేచ్ఛగా మాట్లాడే హక్కుతో పాటు, రాజ్యాంగం ఇచ్చిన హక్కుల్ని కాదనే అధికారం ఎవరికీలేదు. హక్కుల్ని కాలరాస్తున్నవారిని వదిలేసి, జీవచ్ఛవాల్లా మనం బతకడం ఎలాంటిదో అంబేద్కర్ జయంతి నాడు మీరందరూ ఆలోచన చేయాలి అని చంద్రబాబు కోరారు. ఆర్థికఅసమానతలు తగ్గించేందుకు, సంపదసృష్టించి పేదల్ని ఆదుకునేందుకు మనం అందరం కలిసిపనిచేద్దాం. ప్రపంచంలో భారతీయులే అగ్రస్థానాల్లో ఉన్నారు. వారిలో తెలుగువారు ఇంకాముందుంటున్నారు. అలా సంపాదించి, పేరుప్రఖ్యాతులు గడించిన వారంతా పేదరిక నిర్మూలనకు ముందుకురావాలి. దానికోసం పాస్టర్లు చర్చిలను కేంద్రాలుగా చేసుకొని పనిచేయాలని అని చంద్రబాబు పిలుపునిచ్చారు. క్రైస్తవ మిషనరీలు సేవకు మారుపేరు. మీరంతా సేవచేస్తూ, పేదలకు అండగా ఉంటూ పేదలసమస్యలు పరిష్కారానికి కృషిచేస్తుంటే, బాధ్యతగల ముఖ్యమంత్రి మాత్రం తానుచేయాల్సింది విస్మరించి, రాష్ట్రాన్ని తన దోపిడీకి కేంద్రంగా మార్చుకున్నాడు అని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రిగా జగన్ నిలిచాడు. దేశంలోని అంద రి ముఖ్యమంత్రులవద్ద ఉన్న సంపదకంటే, జగన్ సంపదే ఎక్కువ. ఈయన ఆదాయం రూ.510కోట్లు అయితే, దేశంలోని మిగతా ముఖ్యమంత్రులందరి ఆదాయం మాత్రం రూ.465కోట్లు. తాను రోజురోజుకీ ధనికుడు అవుతుంటే, ఓట్లేసిన ప్రజలు మాత్రం కడు దుర్భరస్థితిలో పేదరికంలో మగ్గిపోతున్నారు. జగన్ కు అంతడబ్బు ఎక్కడినుంచి వచ్చింది. దోచుకుంటేనే వచ్చింది అని ఆరోపించారు.

ఇంతటి అవినీతిపరుడు, నేరచరితుడు, అసమర్థుడైన ముఖ్యమంత్రిని ఎప్పుడైనా చూశామా? ప్రజలకు సేవచేసే క్రైస్తవుల్ని, వారి సంస్థల్ని ఆస్తుల్ని కూడా ఈ ప్రభుత్వం వదలడంలేదు. జగన్ కు భయపడి చాలామంది క్రైస్తవులు వారిఆస్తులు, సంస్థల్ని అతనికి సరెండర్ చేశారు. టీడీపీ ప్రభుత్వం నిర్మించిన, పవిత్రమైన క్రిస్టియన్ భవన్ ని జగన్ క్వారంటైన్ కేంద్రంగా మార్చాడు. అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. నాయకుడిగా నేనుచెప్పడంకాదు. మీబాధలు, సమస్యలు, మనోభావాలు ఏంటో తెలుసుకోవడానికే నేను ఇక్కడికి వచ్చాను. తెలుగుదేశంపార్టీ వివివర్గాలతో చర్చిస్తూ, మీరిచ్చే సూచనలు, సలహాలు తెలుసుకుంటోంది. భవిష్యత్ లో కచ్చితంగా వాటిని పరిగణనలోకి తీసుకుంటుంది అని హామీ ఇచ్చారు. క్రైస్తవసోదరులకు ఇంతకు ముందు ఏంచేశామో, భవిష్యత్ లో ఇంకా మెరుగ్గా వారికి ఏంచేస్తామో మాట్లాడుకోవడానికే మనం ఇక్కడ సమావేశమయ్యాం. చర్చిల మరమ్మతులకు టీడీపీప్రభుత్వం మాత్రమే డబ్బులిచ్చింది. గుంటూరులో క్రిస్టియన్ భవన్ నిర్మాణానికి టీడీపీప్రభుత్వం రూ.16కోట్లనిధులిచ్చి, 2ఎకరాల భూమిఇచ్చింది. 80 శాతం వరకు పనులుకూడా పూర్తిచేసింది. కానీ జగన్ అధికారంలోకి వచ్చాక దాని పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. ఆఖరికి పవిత్రమైన క్రిస్టియన్ భవన్ ని జగన్ క్వారంటైన్ కేంద్రంగా మార్చారు. బరియల్ గ్రౌండ్స్ ఏర్పాటు, నిర్మాణానికి కూడా టీడీపీప్రభుత్వం నిధులిచ్చింది. క్రైస్తవ ఆడబిడ్డలకు పెళ్లికానుక కింద రూ.50వేల ఆర్థికసహాయం అందించాము. జెరూసలేం వెళ్లడానికి రూ.75వేల ఆర్థికసహాయం చేసింది టీడీపీ ప్రభుత్వమే. క్రిస్మస్ కానుక ఇచ్చి పేదక్రైస్తవులు సంతోషంగా క్రిస్మస్ పండుగ చేసుకునేలా చేశాం. క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి, దానిద్వారా పేద క్రైస్తవులను ఆదుకున్నాం. టీడీపీ ప్రభుత్వం క్రైస్తవులకోసం అమలుచేసినవి ఏవీ ఈ ప్రభుత్వంలో లేవు అని చంద్రబాబు వివరించారు.

నేను ముఖ్యమంత్రి అయ్యాకే ఉమ్మడిరాష్ట్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించేలా చేశాను అని చంద్రబాబు చెప్పారు. క్రైస్తవులు సేవాభావంతో పనిచేస్తూ, ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్నారు. అలాంటివారికి ఎయిడ్ అవకాశం కల్పించాము. జగన్ వచ్చాక ఎయిడ్ ఆపేసి, క్రైస్తవవిద్యాసంస్థల్ని కబ్జాచేయడానికి ప్రయత్నిస్తున్నాడు. చాలామంది ఇప్పటికే భయంతో క్రైస్తవ మిషనరీలు, విద్యాసంస్థల్ని సరెండర్ చేశారన్నారు. క్రైస్తవ సేవాసంస్థలు, విద్యాసంస్థలు, మతకేంద్రాలు అన్నీపలునగరాలు, పట్టణాల్లో ప్రధానకూడళ్లలో ఉండటంతో ఈప్రభుత్వం వాటిపై కన్నేసింది. వాటితాలూకా భూము లు, ఆస్తుల్ని కబ్జాచేస్తోంది. టీడీపీప్రభుత్వం రాగానే వాటిని తిరిగి, ఆయాసంస్థలకు అప్పగిస్తుంది. టీడీపీ ప్రభుత్వంలో దేవాలయాలు, మసీదులు, చర్చిలపై దాడులు జరిగితే తీవ్రంగా పరిగణించాం. అన్నిమతాలను సమానంగా గౌరవించాం. తాడేపల్లిలో ఒక చర్చిమీద దాడిజరిగితే నేనే స్వయంగా హెలికాప్టర్లో అక్కడికి వెళ్లి పరిశీలించి, నిందితుల్ని కఠినంగా శిక్షించేలా చేశాను అని చెప్పారు.

**టిడిపి అండగా వుంటుంది**

క్రైస్తవసోదరులు ఎదుర్కొంటున్న సమస్యల్ని నాదృష్టికి తీసుకొచ్చారు. టీడీపీ ప్రభుత్వం రాగానే వాటినిపరిష్కరిస్తుంది. క్రైస్తవుల్లో చాలామందిపేదలు ఉన్నారు. అలాంటి పేదలకు అండగా ఉండటమే టీడీపీలక్ష్యం. ప్రజలకు దగ్గరగా ఉంటూ, వారిలో కలిసి పోయేది పాస్టర్లే. వారుకూడా పేదరిక నిర్మూలనకు ప్రభుత్వంతో కలిసిరావాలి. సేవల విషయంలో ముందుండే క్రైస్తవమతపెద్దలు, పేదరికనిర్మూలనలో కూడా ముందుంటే, వారికి టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుంది అని చంద్రబాబు హామీ ఇచ్చారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, నాడు నేనుచూపిన విజనరీ వల్లే హైదరాబాద్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రం విడిపోయాక అమరావతి, పోలవరం నిర్మాణాలతోపాటు, రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధిని పరుగులు పెట్టించాము. సంక్షేమపథకాల్ని దేశంలో ఏరాష్ట్రం అమలు చేయని విధంగాచేశాం. కానీ దురదృష్టవశాత్తూ ఒక్కఛాన్స్ అనే దాన్ని నమ్మి ప్రజలు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రిగా జగన్ నిలిచాడు. దేశంలోని అంద రి ముఖ్యమంత్రులవద్ద ఉన్న సంపదకంటే, జగన్ సంపదే ఎక్కువ. ఈయన ఆదా యం రూ.510 కోట్లు అయితే, దేశంలోని మిగతా ముఖ్యమంత్రులందరి ఆదాయం మాత్రం రూ.465కోట్లు. తాను రోజురోజుకీ ధనికుడు అవుతుంటే, ఓట్లేసిన ప్రజలు మాత్రం కడుదుర్భరస్థితిలో పేదరికంలో మగ్గిపోతున్నారు. జగన్ కు అంతడబ్బు ఎక్కడినుంచి వచ్చింది. దోచుకుంటేనే వచ్చిందన్నారు.

# అసమానతలు తొలగించేందుకు అంబేద్కర్ కృషి

- చంద్రబాబు నాయుడు



సమాజంలోని అసమానతలను తొలగించడానికి అందరికీ ఆమోదయోగ్యమైన చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిచిన మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలుగుదేశం పార్టీ దళితులకు అన్ని విధాలా ప్రాముఖ్యతనిచ్చింది. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళు లర్పించారు. అంబేద్కర్ గొప్పదనాన్ని భావితరాలకు తెలియజేయాలనే ఆలోచనతో అమరావతిలోని దళితులు ఎక్కువగా వున్న శాఖమూరుని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతూ రూ.100 కోట్లతో 20 ఎకరాల్లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, లైబ్రరీ, పార్కుతో కూడిన అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుకు ఆనాడు శ్రీకారం చుట్టాం పేద విద్యార్థులకు విదేశీ విద్య అందించేందుకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకాన్ని తీసుకొచ్చాం. ఏ ఊరిలో అభివృద్ధి పనులు చేపట్టినా వాటిని మొదటగా దళితవాడ నుంచి మొదలెట్టే సంప్రదాయాన్ని తెచ్చాం. ఇకముందు కూడా అంబేద్కర్ స్ఫూర్తితో దళిత సంక్షేమానికి టీడీపీ ఎప్పుడూ కట్టుబడి వుంటామని చెప్పారు.

# మామిడి బోర్డు ఏర్పాటుపై పరిశీలన

- నారా లోకేష్ హామీ

యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం డోన్ నియోజకవర్గం, పోతుదొడ్డి, మానుదొడ్డి గ్రామాల మామిడి రైతులు యువనేతను కలిసి సమస్యలను విన్నవించారు. పోతుదొడ్డి, మానుదొడ్డి గ్రామాలతో పాటు ఇతర గ్రామాల్లోనూ మామిడి తోటలు అధికంగా ఉన్నాయి. మామిడిని ఇతర రాష్ట్రాలకు ఎక్కువగా ఎగుమతి చేస్తున్నాం. గిట్టుబాటు ధరలు లేని సమయంలో ఇబ్బందులు పడుతున్నాం. మామిడికి ధరల్లేనప్పుడు నిల్వ ఉంచుకోవడానికి స్టోరేజ్ గోడౌన్ ఏర్పాటు చేస్తే ఎంతో మంది రైతులకు మేలు జరుగుతుంది. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మామిడి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

పంట నష్టపోయిన వారిని కూడా ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. టీడీపీ హయాంలో గిట్టుబాటు ధరకు అదనంగా రూ.2లు ఇచ్చి ఆదుకున్నాం. వైసీపీ నేతలు సిండికేట్లుగా మారి మామిడి రైతుల్ని దగా చేస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధరల్లేకపోయినా వైసీపీ నేతలు కమీషన్లు దండుకుంటున్నారు. రాష్ట్రంలో మామిడి బోర్డు ఏర్పాటు చేయాలి. ధరల స్థిరీకరణ నిధికి రూ.3 వేల కోట్లు కేటాయిస్తానని హామీనిచ్చిన జగన్ మర్చిపోయారు. మేము అధికారంలోకి వచ్చాక మామిడి బోర్డు, స్టోరేజ్ గోడౌన్ ఏర్పాటుపై ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

# ఉద్యానవన రైతులకు సబ్సిడీ ప్యాక్ హౌస్ లు

నారా లోకేష్ వెల్లడి



యువగళం పాదయాత్రలో భాగంగా డోన్ నియోజకవర్గం, ప్యాపిలి నియోజకవర్గం, ప్యాపిలి గ్రామానికి చెందిన చిన్న సుంకన్న తన మామిడి తోటలో ఉన్న ప్యాక్ హౌస్ వద్ద కూర్చుని ఉండగా, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆ రైతును చూసి తన వద్దకు వెళ్లాడు. ప్యాక్ హౌస్ పై ఉన్న వివరాలు చూసి, దాని వల్ల జరుగుతున్న లాభాలు సదరు రైతును అడిగి తెలుసుకున్నారు. రైతు చిన్న సుంకన్న మాట్లాడుతూ 2014-15 సంవత్సరంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 5ఎకరాల పైబడి ఉద్యాన పంటలు పండించే రైతులకు ప్యాక్ హౌస్ లను నిర్మించారు. మొత్తం హౌస్ విలువ రూ.4.10లక్షలు. దీనిలో రైతుకు రూ.2లక్షలు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించింది. ఈ హౌస్ నిర్మించుకోవడం వల్ల కోసిన పంట ప్రకృతి విపత్తులకు గురై పాడవకుండా కాపాడుకుంటున్నాం. గతంలో ఇవి లేనప్పుడు పంట మొత్తం పాడైపోయి విపరీతంగా నష్టపోయేవాళ్లం. 2018-19 సంవత్సరంలో నేను ఈప్యాక్ హౌస కట్టించుకున్నాను. ప్రస్తుత ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసింది. ప్యాక్ హౌస్ లేని ఉద్యాన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

దానిపై నారా లోకేష్ స్పందిస్తూ చంద్రబాబుకు రైతులు ఎదుర్కొనే సమస్యలపై పూర్తి అవగాహన ఉంది. కేంద్రం అందించే పథకాలకు, రాష్ట్ర నిధులను జత చేసి రైతులను ఆదుకునేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్ మెంట్ ఆఫ్ హార్టికల్చర్(ఎం.ఐ.డీ.హెచ్.) పథకంలో భాగమే ఈ ప్యాక్ హౌస్ ల నిర్మాణం. ఉద్యాన రైతులకు 90శాతం సబ్సిడీతో డ్రిప్ ఇచ్చి చంద్రబాబు ప్రోత్సహించారు. ఎవరికైతే ప్యాక్ హౌస్ లు లేక ఇబ్బందులు పడుతున్నారో అటువంటి రైతులను మేం అధికారంలోకి వచ్చాక ఆదుకుంటాం. గతంలో నిర్మించిన విధంగా ఉద్యాన రైతులకు సబ్సిడీపై ప్యాక్ హౌస్ లు నిర్మిస్తాం. ఉద్యాన రైతులకు కావాల్సిన యంత్రాలు, యంత్ర పరికరాలు, వ్యవసాయ పనిముట్లను అందిస్తామని చెప్పారు.



# అధికారంలోకి రాగానే సబ్సిడీలు పెంచుతాం

- నారా లోకేష్ హామీ

యువగళం పాదయాత్రలో భాగంగా డోన్ నియోజకవర్గంలో శుక్రవారం గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో 1.76కోట్ల గొర్రెలు, 55.22లక్షల మేకలు ఉన్నాయి. గొర్రెలు,మేకల పెంపకానికి అవసరమైన పచ్చిక బయలు భూములు తగ్గిపోయాయి. ఎన్.సి.డీ.సీ పథకంలో సబ్సిడీ 20శాతమే ఉంది. దాన్ని 75శాతానికి పెంచాలి. జీవాలకు షెడ్లు నిర్మించి ప్రకృతి విపత్తుల నుండి కాపాడాలి. గొర్రెలు,మేకల పెంపకందారులకు 50ఏళ్లకే పెన్షన్లు అందించాలి. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాలను ఆదుకున్నది తెలుగుదేశం ప్రభుత్వం. గతంలో సబ్సిడీపై గొర్రెలు, మేకల యూనిట్లను అందించాం. ఉచిత ఇన్సూరెన్స్ అందించి జీవాల పెంపకందారుల నష్టాలను తగ్గించాం. అధికారంలోకి వచ్చాక సబ్సిడీలు పెంచుతాం. జీవాలకు షెడ్లు నిర్మిస్తాం. 50ఏళ్లకు పెన్షన్లపై మ్యానిఫెస్టోలో స్పష్టతనిస్తాం అని హామీ ఇచ్చారు.



# వ్యవసాయం లాభసాటి అయ్యేలా చర్యలు

- నారా లోకేష్ హామీ

యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం డోన్ నియోజకవర్గం, ప్యాపిలి మండలం, ప్యాపిలి గ్రామంలో వేరుశనగ రైతు రామన్నను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కలిశారు. పాదయాత్రగా వెళ్తూ పొలంలో పని చేసుకుంటున్న రామన్న వద్దకు వెళ్లి వెంటనే రైతు వద్దకు వెళ్లి వ్యవసాయం ఎలా ఉందని వాకబు చేశారు. రైతు రామన్న మాట్లాడుతూ నాకు 5 ఎకరాల పొలం ఉంది. వేరుశనగ పంట వేశాను. డ్రిప్ ఉండడం వల్ల పంట తీయగలుగుతున్నాను. టీడీపీ పాలనలో 90శాతంపై డ్రిప్ ఇచ్చేవాళ్లు. తక్కువ పెట్టుబడితో, ఎక్కువ లాభాలు వచ్చేవి. నేడు డ్రిప్ మేమే కొనుక్కోవాల్సి వస్తోంది. వైసీపీ ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడం లేదు. నకిలీ విత్తనాలు వల్ల పంట నష్టం జరుగుతోంది. మాకు మంచి విత్తనాలు, సబ్సిడీపై ఎరువులు, డ్రిప్ ఇస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని లోకేష్ కు వివరించారు. దానిపై లోకేష్ స్పందిస్తూ రైతు ముఖంలో చిరునవ్వు చూడడమే టీడీపీ లక్ష్యం. గత పాలనలోనూ రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాం. 90శాతం సబ్సిడీపై డ్రిప్ తో పాటు, యంత్రాలు, వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు కూడా సబ్సిడీపై అందించి రైతులను ఆదుకున్నాం. జగన్మోహన్ రెడ్డికి వ్యవసాయంపై అవగాహన లేదు. రైతులు పడే కష్టాలు ఏమీ తెలియవు. అందుకే డ్రిప్ రద్దు చేశాడు. జేబులు నింపుకునేందుకు నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు అమ్మేవాళ్లను ప్రోత్సహిస్తున్నాడు. మేం అధికారంలోకి వచ్చాక రైతులకు గతంలో అమలు చేసిన పథకాలను పునరుద్ధరిస్తాం. రైతులను ఆదుకుని వ్యవసాయం లాభసాటి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# నదుల అనుసంధానంతో రాయలసీమకు జలాలు

- నారా లోకేష్ వెల్లడి

యువగళం పాదయాత్రలో భాగంగా డోన్ నియోజకవర్గం ప్యాపిలి గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. జిల్లాలో ప్యాపిలి పెద్ద మండలం.మండలానికి నాలుగుదిక్కులా చెరువులున్నాయి. కానీ వాటిలో నీరు ఇంకిపోయింది. ఎండాకాలంలో నాలుగు రోజులకోసారి మాత్రమే నీళ్లు వస్తున్నాయి. కెసి ప్రధాన కాలువలు, తుంగభద్ర, కృష్ణా నదుల నుండి చెరువులకు ఎవరూ నీరు తీసుకురావడం లేదు. ప్యాపిలి గ్రామంలో 16వేల జనాభా ఉంది. వర్షాధార పంటలపైనే ఆధారపడ్డాం. ఫీజు రీయింబర్స్ మెంట్ లేక మా పిల్లలు ఉన్నత చదువులకు వెళ్లలేకపోతున్నారు. మా గ్రామంలోని చెరువులకు నీళ్లు, మా పిల్లలకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు చంద్రబాబు



ప్రయత్నించారు. పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు నీళ్లిచ్చిన వ్యక్తి చంద్రబాబు. పోలవరాన్ని పూర్తిచేసి మిగుల జలాలను రాయలసీమకు తీసుకురావాలని సంకల్పించారు. 72శాతం పోలవరం పనులు చంద్రబాబు పూర్తిచేస్తే, జగన్ రెడ్డి దాన్ని గోదావరిలో ముంచేశాడు. తాగు, సాగు నీళ్లు ఇవ్వడంపై జగన్ రెడ్డికి చిత్తశుద్ధి లేదు. మేం అధికారంలోకి వచ్చాక నదుల అనుసంధానం ద్వారా రాయలసీమకు నీళ్లిస్తాం. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని పునరుద్ధరించి పేద,బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు ఉన్నతవిద్యను అందిస్తాం అని హామీ ఇచ్చారు.

# ఇన్పుట్ సబ్సిడీ ఆలోచన లేని ప్రభుత్వం

నారా లోకేష్ విమర్శ





యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం డోన్ నియోజకవర్గం హనుమంతురాయునిపల్లి గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. గత మూడేళ్లుగా వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయంలో నష్టాలు చూస్తున్నాం. కరువు మండలాలకు పరిహారం అందడం లేదు. గతంలో పంటబీమా, ఇన్ పుట్ సబ్సిడీ, కరువు చెక్కులు వచ్చేవి. గ్రామంలో ఉన్న నీటి సమస్య దృష్ట్యా చెరువు ఏర్పాటు చేయాలి.

మా సమస్యలను పరిష్కరించి, గ్రామ రూపురేఖలు మార్చాలి అని కోరారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. కరువు పరిస్థితులు అంచనా వేసి గతంలో మండలాల వారీగా అదనంగా పనిదినాలు కల్పించాం. జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో ఒక్కసారి మాత్రమే రైతులకు బీమా సొమ్ము అందించారు. ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలన్న ఆలోచన ప్రభుత్వానికి పట్టడం లేదు. హనుమంతురాయునిపల్లిలో ఎన్ఆర్జీసీ నిధులతో చెరువు ఏర్పాటుకు ప్రయత్నిస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి



మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో డా. బి.ఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెదేపా అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు డా. అంబేడ్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలు అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్బంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ దేశానికి డా. అంబేడ్కర్ చేసిన సేవలు జ్ఞాపకం చేసుకున్నారు. కింజారపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. డా. అంబేడ్కర్ ఒక కులానికో, ఒక మతానికో చెందిన వారు కాదు. ఆయన సకల జనాలకు చెందిన మహనీయుడని అన్నారు.

నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ.. బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం దేశానికే దిక్సూచీ అయ్యింది. రాజ్యాంగం దేశంలోని 29 రాష్ట్రాలలో సక్రమంగా అమలవుతుంటే ఒక్క ఏపీలో దుర్వినియోగానికి గరౌతోంది. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సబ్ ప్లాన్ నిధులను 100 శాతం అమలు చేసిన ప్రభుత్వం టిడిపి. అమరావతిలో తెలుగుదేశం పార్టీ నిర్మించ తలపెట్టిన 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ధ్వసం చేశాడు. జగన్ రెడ్డి అరాచకాలపై రాబోయే ఏడాది దళితులంతా ఏకమై పోరాటం చేయాలన్నారు.

కె.జవహర్ మాట్లాడుతూ.. నాడు అంబేడ్కర్ ఇచ్చిన బోధించు, సమీకరించు, పోరాడు నినాదం నేడు రాష్ట్రానికి చాలా అవసరం. దళితులు జగన్ పై పోరాడాల్సిన అవసరం అనివార్యమైంది. దళితుల తమ రాజ్యాంగపరమైన హక్కులు చట్టబద్ధంగా పొందాలంటే జగన్ పై పోరాడక తప్పదని అన్నారు.

వంగలపూడి అనిత మాట్లాడుతూ.. ఒక సమాజంలో మహిళ సాధించిన అభివృద్ధిని బట్టి ఆ సమాజం పురోగతిని లెక్కిస్తానని బాబాసాహెబ్ అంబేడ్కర్ అన్నారు.

పిల్లి మాణిక్యాల రావు మాట్లాడుతూ.. డా. అంబేడ్కర్ దేశంలోని నెలకొన్న అన్ని వివక్షలు, వైరుధ్యాలు పోవాలని ఆశించారు. అంబేడ్కర్ కేవలం దళితులకు చెందిన వ్యక్తి అని చూస్తుంటే బాధకలుగుతుందని అన్నారు.

కార్యక్రమంలో తెదేపా మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, టీడిపి కార్య నిర్వాహక కార్యదర్శి బొద్దులూరు వెంకటేశ్వరరావు బుచ్చి రాంప్రసాద్ వందనా దేవి టిడిపి కార్యదర్శి ఇనగంటి జగదీష్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోడూరి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం



రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనను అంతమొందించి ,అంబేద్కర్ ఆశయాలను తెలుగుదేశం పార్టీ కొనసాగిస్తుందని నేతలు పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా ఇంకొల్లులో జరిగిన ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో జై భీమ్ జై తెలుగుదేశం బహిరంగ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మాజీమంత్రి నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, చీరాల ఇంచార్జి ఎమ్ ఎమ్ కొండయ్య లు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగ ఫలాలను దళితులకు అందించకుండా జగన్మోహన్ రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. మహనీయుడు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రజలంతా కంకణ బద్దులు కావాలన్నారు. తెలుగుదేశం పార్టీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల రూపకల్పన చేసిందన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాల ను నిలిపి వేసిందన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి ప్రతిరోజు అవహేళన జరుగుతుందన్నారు. రాజ్యాంగం చాలా గొప్పదని, పరిపాలించేవారు సరిగా లేకుంటే గాడి తప్పుతుందన్నారు. రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం చెందిందన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం: భరత్ ట్వీట్

పౌరుల అభివృద్ధే దేశాభివృద్ధి అని చెప్పిన మహనీయుడు, రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తూ విశాఖ పార్లమెంటరీ టిడిపి ఇన్ ఛార్జ్ భరత్ ట్విట్ట్ చేశారు. మనమందరం రాజ్యాంగ హక్కులు కల్పించిన అంబేద్కర్ జయంతిని జరుపుకుంటూ ఉంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం అదే రాజ్యాంగాన్ని కాలరాస్తుంది. ఇప్పటికే మూడు సార్లు గీతం యూనివర్సిటీ లోకి అర్ధరాత్రి వేళల్లో అక్రమంగా పోలీసు యంత్రాంగాన్ని పంపించి, ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, రాజ్యాంగం మీద ఎలాంటి గౌరవం లేకుండా దౌర్జన్యానికి పాల్పడటం ఈ ప్రభుత్వ నిరంకుశ పాలనకు అద్దం పడుతుందని ఆ ట్వీట్ లో పేర్కొన్నారు.

## టిఎన్ టియుసి పార్లమెంట్ అధ్యక్షులు నియామకం

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు పార్లమెంట్ అధ్యక్షులను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ పార్లమెంటరీ నియోజక వర్గంలోని విశాఖ (వెస్ట్) కు నక్కా లక్ష్మణ్ రావు, గుంటూరులో గుంటూరు (వెస్ట్)దొంతా నాగేశ్వరరావు, రాజంపేటలోని మదనపల్లికి పుల్లగుంట గంగులప్పను నియమించినట్లు తెలిపారు. బ్రాహ్మణ సాధికారత కన్వీనర్ రామ్ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ గా బుచ్చిరాం ప్రసాద్, సభ్యునిగా శిష్టా రోహిత్ ను నియమించినట్టు కూడా అని చెప్పారు.

## 100 చోట్ల ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు

ప్రపంచ వ్యాప్తంగా 100 చోట్ల ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ప్రపంచ తెలుగు ప్రజల గుండె చప్పుడు ఎన్టీఆర్ అని, జాతి నిర్మాణం వైపు తెలుగు ప్రజలను జాగృతం చేసిన మహోన్నత వ్యక్తీ ఎన్టీఆర్ అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కట్టబెట్టిన సామాజిక ఉద్యమ నిర్మాత ఎన్టీఆర్. ఆయన నేటి తరానికి ఒక స్ఫూర్తి, భావితరాలకు ప్రేరణ. అటువంటి మహోన్నత వ్యక్తి శత జయంతి ఉత్సవాలను ఈ సారి ప్రపంచ వ్యాప్తంగా మే 28 వరకు 100 ప్రాంతాల్లో నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. అందులో భాగంగా తెలంగాణ లో 17 పార్లమెంట్‌లలో, ఆంధ్రప్రదేశ్ 25 పార్లమెంట్‌లలో, దేశ వ్యాప్తంగా 10 చోట్ల, అంతర్జాతీయ స్థాయిలో 47 చోట్ల నిర్వహించనున్నామని. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు విజయ వంతం చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారని ఆయన తెలిపారు. అన్న ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో ప్రతి తెలుగు అభిమాని పాల్గొని ఎన్టీఆర్‌పై అభిమానాన్ని చాటాలని ఆయన సూచించారు.

## టిడిపి నుంచి దళితుల్ని వేరు చేయలేరు

అంబేడ్కర్ జయంతి నాడే అంబేడ్కర్ పేరుపై నారా లోకేష్ వ్యాఖ్యలను వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని మద్దిపాటి వెంకటరాజు అన్నారు. నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం, జక్కసానిపల్లి గ్రామ ఎస్సీలతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు.ఆ సమయంలో అంకులప్ప అనే దళితుడు అంబేడ్కర్ విదేశీ విద్యపై అడిగిన ప్రశ్నకు లోకేష్ గారు చెప్పిన సమాధానాన్ని వక్రీకరిస్తూ సాక్షి, పేటిఎం బ్యాచ్ దుష్ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు పెట్టిన అంబేడ్కర్ విదేశీ విద్యను తొలగించిన జగన్ రెడ్డి తన పేరు పెట్టుకున్నారు.టిడిపి అధికారంలోకి వస్తే డా. అంబేడ్కర్ పేరును విదేశీ విద్యకు పునరుద్దరిస్తామని లోకేష్ గారు చెప్పారు. జగన్ రెడ్డి విదేశీ విద్యకు అంబేడ్కర్ పేరును తొలగించినప్పుడు లోకేష్ గారు స్వయంగా మంగళగిరిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద పేరును పునరుద్ధరించాలని పోరాటం చేశారు.

## గీతంపై కుట్రపూరిత దాడులు



విశాఖలో విద్యారంగంలో ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న గీతం విద్యాసంస్థలపై వైసీపీ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు అన్నారు. రాష్ట్రంలో వైసిపికి లేదా జగన్ రెడ్డికి వ్యతిరేకంగా ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు ప్రజల దృష్టి మరల్చడానికి గీతం విద్యాసంస్థలపై పలు దఫాలుగా దాడులు జరిపారు. గీతం విద్యాసంస్థలపై దాడులు కుట్రతో కూడిన రాజకీయ ప్రేరేపితమైన దాడులు.గీతం విద్యాసంస్థల ద్వారా ఏపీలో విద్యార్థులకు స్వర్గీయ ఎం వి వి ఎస్ మూర్తి విశేష సేవలను అందించారు. గీతం విద్యాసంస్థల చుట్టుపక్కల సామాన్య ప్రజలను కూడా భయభ్రాంతులకు గురి చేయటం జగన్ రెడ్డి అరాచక చర్యలకు నిదర్శనం.గత నాలుగు సంవత్సరాలుగా వైసిపి నాయకులు అనేక భూకబ్జాలకు పాల్పడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సేవ్ విశాఖపట్నం పేరుతో కబ్జాలు జరుగుతున్నాయని సదస్సు నిర్వహించిన వారే కంచే చేను మేసినట్లుగా భూములు కబ్జా చేసి వాటాలు పంచుకుం టున్నారు. ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములు అనే తేడా లేకుండా వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూకబ్జాలు గత చరిత్రలో ఎన్నడూ జరగలేదు. ప్రభుత్వ ఆఫీసులను కూడా తాకట్టు పెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసీపీ ప్రభుత్వమే అని చెప్పాలి.తెలుగుదేశం నాయకులకు చెందిన భూములపై ఈ ప్రభుత్వం కక్షగట్టి దాడులు నిర్వహిస్తుంది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ నేతలు చేసిన భూకబ్జాలపై చర్యలు తీసుకుని భూములను స్వాధీనం చేసుకుంటాం.



గత ప్రభుత్వం చేపట్టిన దాదాపు 28 పథకాలను రద్దు చేశారు. దీనికి గల కారణం కూడా దళిత వర్గాల వారికి ఈ ముఖ్యమంత్రి సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. దళితులపై హత్యలు, కేసులు పెరిగాయి.

- కిమిడి కళా వెంకటరావు, మాజీ మంత్రి

## అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు



శృంగవరపుకోట నియోజకవర్గం ఇంఛార్జ్ శ్రీమతి కోళ్ల లలిత కుమారి ఆదేశాల మేరకు కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ ఆధ్వర్యంలో కొత్తవలస గ్రామంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సంద ర్భంగా ఆయన విగ్రహానికి టీడీపీ విశాఖ పార్లమె ంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను) పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా పేరు గాంచిన మహనీయుడు అంబేద్కర్, ఆయన నిరుపేద కుటుంబంలో పుట్టి, తన ప్రజ్ఞా పాట వాలతో, స్వయం కృషితో అత్యుత్తమ స్థానాన్ని అలంకరించిన మహామనిషి, గొప్ప మానవతా వాది, మహోన్నత విద్యావేత్త కొని యాడారు. దేశంలో అణగారిన షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల, వర్గాల యొక్క హక్కులకోసం పోరాటంలో ముందుండి, వారి హక్కులకు భద్రత కల్పించిన విశిష్ట వ్యక్తి అంబే డ్కర్ అని ఆయన మాట్లాడుతూ అన్నారు. దేశం లోని అన్నివర్గాల ప్రజలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో సమన్యాయంకోసం అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్విరామంగా కృతనిశ్చయముతో, అవిశ్రాంతిగా కృషి చేసి వ్యక్తి అని అన్నారు.

## సీఎం జగన్‌కు సెల్ఫీ ఛాలెంజ్ విసిరిన మాజీ మంత్రి కోండ్రు



రాజాం మండల పరిధిలో గల కంచరాం గ్రామంలో టౌన్‌షిప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిడ్కో) నిర్మించిన ఇళ్ల వద్ద ఫోటోలు దిగి, లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు ఎందుకు కేటాయించలేదని మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ శుక్రవారం నాడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. గత టిడిపి హయాంలో 2.50 లక్షల ఇళ్ల ను నిర్మించామని,అయితే లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించడంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విఫలమైందని కోండ్రు మండిపడ్డారు. సంక్షే మానికి పెద్దపీట వేసింది తెలుగుదేశం పార్టీ అని పేదలకు 2 రూపా యలకే కేజీ బియ్యం,పక్కా ఇళ్లు వంటి పథకాలను స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు ప్రారంభిం చారన్నారు. రాష్ట్ర ప్రజలపై జగన్ 10 లక్షల కోట్ల రూపాయలకు పైగా అప్పుల భారం మోపారని, నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం పన్నులు భారీగా పెంచారని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం లో రాష్ట్రాన్ని ముప్పై ఏళ్ళ ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని కోండ్రు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బడుగు వర్గాల అభ్యుదయానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ : కోళ్ల లలిత కుమారి



షెడ్యూల్ కులాలు, తెగలు, ఇతర వెనుక బడిన వర్గాల అభ్యుదయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్విరామంగా కృషి చేశారని, ఆయన జీవితంలో ఎన్నో దారుణమైన అవమా నాలు, బాధలు పడ్డారని శృంగవరపు కోట నియోజకవర్గం ఇంఛార్జ్ శ్రీమతి కోళ్ల లలిత కుమారితెలిపారు. వేపాడ మండలం, వావిల పాడు గ్రామాలలో వేపాడ మండల పార్టీ ఉపా ధ్యక్షులు పోతల వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ నాయకులులి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సంద ర్భంగా ఆయన విగ్రహానికి శృంగవరపు కోట నియోజకవర్గం ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీని కోస ం భారతదేశంలో ఈ కులవ్యవ స్థను పూర్తిగా రూపుమాపేవిధంగా ఒక కృత నిశ్చయానికి వచ్చి, దాన్ని నిర్మూలిం చడమే ఏకైక మార్గంగా భారత రాజ్యాంగం అనే గంధంను రూపొందించడం జరిగిందని ఆమె అన్నారు.

## యుగపురుషుడు, మహాజ్ఞాని అంబేద్కర్ : కిమిడి



యుగ పురుషుడు,మహా జ్ఞాని, భారతదేశం రాజ్యాంగ నిర్మా త, ఆశయ సాదకుడు, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్బం గా" పాలకొండ నియోజక వర్గం ఎలాం జంక్షన్ పరిధి లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించిన "పొలి ట్ బ్యూరో మెంబెర్,ఎచ్చెర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కిమిడి. కళా వెంకట రావు", పాలకొండ నియోజకవర్గం ఇందార్జ్ నిమ్మక జయక్రిష్ణ పాల్గొన్నారు.



గుమ్మలక్ష్మిపురం మండల కేంద్రములో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహం వద్ద మండల పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఆ మహనీయునికి కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీమతి తోయక జగదీశ్వరి నివాళులు అర్పించారు.

## ప్రపంచదేశాలకు స్ఫూర్తి ప్రధాత అంబేద్కర్ : కోండ్రు మురళి



భారతదేశ చరిత్రలోని డాక్టర్ భీమ్ రావ్ రామ్‌జీ అంబేద్కర్ సమానత్వం,నిమ్నజాతి వర్గాల హక్కుల కోసం పోరాట యోధుడిగా ఆయన జీవితాంతం ప్రపంచదేశాలకు స్ఫూర్తిదాయకం అని మాజీ మంత్రి టీడిపి రాజాం నియోజకవర్గం ఇందార్జి కోండ్రు అన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా రాజాం నియోజక వర్గం లో గల పొగిరి,రాజాం అంబేద్కర్ జంక్షన్ మరియు బొబ్బిలి రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహాల కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పొనుగుటి వలస అంబేద్కర్ కాలనీలో నూతన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం చేసి అంబేద్కర్ కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేథ్కర్ గారి 132వ జయంతి సందర్భంగా తణుకు మున్సిపల్ ఆఫీస్ వద్ద, ఎన్టీఆర్ పార్క్ వద్ద గల అంబేథ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ , తణుకు పట్టణ నాయకులు కార్యకర్తలు.

## ఆర్టీసీ డిపోలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ఆర్టీసీ డిపోలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శృంగవరపుకోట మండలం, శృంగవరపుకోట గ్రామంలోని పి.టి.డి ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయ్ అసోసియేషన్, ఎస్.కోట డిపో కమిటీ సభ్యులు యొక్క సంయుక్త ఆధ్వర్యంలో పట్టణ ఆర్టీసీ డిపో నందు ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా శృంగవరపుకోట నియోజకవర్గం ఇంఛార్జ్ శ్రీమతి కోళ్ల లలిత కుమారి హాజరయ్యారు. అనంతరం బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.



విశాఖపట్నంలో జరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుని ఉత్తరాంధ్ర జోన్ 1 సమీక్ష సమావేశంలో భీమిలి నియోజకవర్గం రెండవ స్థానం సాధించిన సందర్భంగా నియోజకవర్గ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్‌కి భీమిలి నియోజకవర్గ టీడిపి ఇన్చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు దిస్సాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.





డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడు కలు టెక్కలిలో పలు చోట్ల ఘనంగా టిడిపి నాయకులు నిర్వహించారు

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు ఇరువురు దళిత పక్షపాతిగా నిలిచి, అనేక సంక్షేమ పథకాలను అందించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా దళితుల అభ్యుదయున్నత కోసం కృషి చేశారు.
- గిడ్డి ఈశ్వరి, మాజీ ఎమ్మెల్యే



## కూల్చడం తప్ప జగన్‌కు అభివృద్ధి చేయడం తెలీదు : బండారు సత్యానందరావు



కొత్తపేట నియోజకవర్గం జగన్ ప్రభుత్వానికి కూల్చడం తప్ప అభివృద్ధి చెయ్యడం రాదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమంలో బండారు సత్యానందరావు, పార్లమెంట్ టీడిపి ఇంఛార్జ్ గంటి హరీష్ మాధూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అంటే అభివృద్ధి అని జగన్ అంటే కూల్చివేత అని అన్నారు. జగన్ ప్రవేశపెట్టిన పథకాలు పనులలో ఆరంభ సూరత్వమే తప్ప కార్యాచరణ వుండదని ఆరోపించారు. ఆలమూరు గ్రామంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పూర్తి అభివృద్ధి చేశామని మారుమూల వీధులలో సైతం సిమెంట్ రోడ్లు వేసిన ఘనత వుందని, వైసిపి ప్రభుత్వం వచ్చాకా రోడ్లు కాదు కదా గుంతలు కూడా పరిస్థితి లేదని దుయ్యబట్టారు. కేంద్రం ప్రభుత్వ పథకమైన జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలలో త్రాగునీటి సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో పెట్టినా ఆ నిధులను కూడా జగన్ ప్రభుత్వం దారి మళ్ళించిందని ఆరోపించారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కొత్తపేట నియోజకవర్గంలో ఘన విజయం సాధించడం ఖాయమని, అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామంలో వున్న డ్రైనేజీ వ్యవస్థకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తానని, గ్రామాన్ని మరలా పూర్తి అభివృద్ధి పథంలో నడిపిస్తానని సత్యానందరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామానుజుల శేషయ్య, ప్రముఖ న్యాయవాది సునీల్, ఒంటిపల్లి సతీష్, ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు), క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ లు బూత్ ఇంచార్జ్ లు టీడిపి నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు.

---



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల మల్లిఖార్జున రావు (బాబ్జి) గారు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నందు జయంతి వేడుకలు జరిగింది. అనంతరం తాడేపల్లి గూడెం పట్టణ కడకట్ల .వీకర్స్ కాలనీ. తాడేపల్లిగూడెం రూరల్ మండలం కుంచనపల్లి గ్రామంలో వున్నా అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

---



భీమవరం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మి పిలుపుమేరకు భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్, జిల్లా గౌడ సమైక్య కన్వీనర్ వీరమల్లు సూరిబాబు, మండల టీడిపి కార్యకర్తలు నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

---

### మొగల్తూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



మొగల్తూరు మండలం రామలబందు గురువు పల్లె పాలెంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో నరసాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందిస్తూ ఈ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగ నడుస్తుందని రాష్ట్రంలో ఎక్కడ చూసినా హత్యలు కుతంత్రాలతో ఈ ప్రభుత్వం నడుస్తుందని మరల అంబేద్కర్ రాజ్యాంగం రావాలి అంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు బస్వాని ఏడుకొండలు పాల శివ బల్ల శ్రీను మోకా విజయ్ కుమార్ కొల్లాటి నాగేశ్వరరావు పాల రాంబాబు మామిడి శెట్టి సత్యనారాయణ పాల గోపాలం చెల్లబోయిన పెద్దిరాజు మోకా ఏడుకొండలు డొల్ల రత్నరాజు పెచ్చేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

---



మన రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉండి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్. ఆర్. పి అగ్రహారంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆ మహనీయుడికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు , మాజీ అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కన్నెగంటి రూత్ కళ, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జల విద్యుత్ విధానకర్త అంబేద్కర్

### రంగన్నగూడెంలో నివాళులర్పిస్తున్న టిడిపి నేతలు



భారతదేశ రాజ్యాంగానికి నిర్మాణం చేయడంతో పాటు దేశ జన వనరుల అభివృద్ధిపై పాలసీల రూపకల్పనలో అంబేద్కర్ కృషి అత్యంత ప్రాముఖ్యత కలిగింది సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకటగోపాల కృష్ణారావు అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం రంగన్న గూడెం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు మాట్లాడుతూ 1937లో భారత ప్రభుత్వం కార్మిక శాఖ ఏర్పాటు చేసినప్పుడు పరిశ్రమలు, సాగునీరు, విద్యుత్ ఇతర విభాగాలు కూడా కార్మిక శాఖ పరిధిలోనే ఉండేవని ఆ సమయంలో కార్మికశాఖ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1945 సెంట్రల్ వాటర్ వేస్ ఇరిగేషన్ నావిగేషన్ కమిషన్‌ను అన్ని రాష్ట్రాలు ప్రావిన్సులు ప్రభుత్వాల అంగీకారంతో కమిషన్ ఏర్పాటు చేయడానికి అంబేద్కర్ ముఖ్య కారకుడని గుర్తు చేసుకున్నారు.

---



నరసాపురం పట్టణం టాక్సీ స్టాండ్ అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నర్సాపురం టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం పట్టణ మండల నాయకులు వివిధ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

---



ఉండి నియోజకవర్గం ఆకివీడు పట్టణంలో మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా 8వవార్డ్ లో గల అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కటింగ్ చేసి.వృద్ధులకు. మహిళలకు.దుప్పట్లు.పండ్లు.పంపిణీ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

---

### అణగారిన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ అలుపెరగని పోరాటం : మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



భారత రాజ్యాంగ నిర్మాత అణగారిన వర్గాల హక్కుల కోసం ఆధునిక భారతదేశం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆర్థికవేత్త . రాజకీయ వేత్త భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పాడేరు ఓల్డ్ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాడేరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఉద్యోగ గిరిజన సంఘం గిరిజన జేఏసీ జగన్ సెంబ్లీలో బోయ వాల్మీకి బెంతు ఒరియాలను కలుపుతూ తీర్మానం చేసిన దానికి ఒక్కరోజు నిరసన కార్యక్రమం చేపట్టారు

---

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజూ ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానికి రాజకీయ భిక్ష పెట్టింది. ఎమ్మెల్యే చేసింది చంద్రబాబు. సీట్ కోసం చంద్రబాబు కాళ్ల దగ్గర పడిన విషయం కొడాలి నానికి గుర్తు లేదా ? కుటుంబాల మధ్య కూడా చిచ్చు పెట్టే నీచ మనస్తత్వం కలిగిన వ్యక్తి కొడాలి నాని

\- కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి



# అంబేద్కర్ రాజ్యాంగమే దేశానికి రక్షణ కవచం



విజయవాడ పార్లమెంట్ సభ్యుని కార్యాలయం కేశినేని భవన్ లో ..

భారత రాజ్యంగ నిర్మాత, సామాజిక న్యాయం కోసం శ్రమించిన మహనీయుడు, స్వతంత్ర భారత తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రి,డా బాబా సాహెబ్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఎంపి కేశినేని నాని కార్యాలయం కేశినేని భవన్‌లో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు విస్రం డేనియల్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ అధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా టీడిపి ప్రధాన కార్యదర్శి శ్రీ వాసం మున్నియ్య ముఖ్య అతిథిగా డా,,బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన టీం టీడిపి విజయవాడ కుటుంబ సభ్యులు, పలువురు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పామర్రు మండలం కొండిపర్రు గ్రామంలో.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ శ్రీ వర్ల కుమార్ రాజా. వారితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద..

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు పీవీ సురేష్ బాబు అధ్వర్యంలో ఈరోజు వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ గారి అంబేద్కర్ గారు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ కమిటీ సభ్యులు నల్లబోతుల రామకోటేశ్వరరావు రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీంఖాన్ మరియు రాష్ట్ర మాజీ ఎస్సీ సెల్ నాయకులు పళ్ళమీసాల దాసయ్య, లాయర్ సిద్దయ్య మాట్లాడుతూ. ప్రపంచములోనే గొప్ప రాజ్యాంగంను మనకు అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరి వాడు కాదు, అందరి వాడు. ఈదేశంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారంటే అందుకు కారణం అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే. అంటరానితనంకు,కులవివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా,బడుగుల హక్కుల కోసం జీవితాంతం పోరాటం చేసిన మహెూన్నత వ్యక్తి అని అన్నారు.



ప్రపంచ దేశాలలో ఎన్ని విపత్కర పరిస్థితులు వచ్చి కొన్ని దేశాలు యుద్ధ వాతావరణంలో అలమటించినా, భారతదేశానికి మాత్రం ఇటువంటి ఇబ్బందులు కలగకుండా రూపొందించిన అంబేద్కర్ రాజ్యాంగమే దేశానికి రక్షణ కవచంలా ఉందని శాసనసభ్యులు గద్దె రామమోహన్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం అశోక్ నగర్లోని తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నేతృత్వంలో అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి గద్దె రామమోహన్, ఇస్రం దానియేలులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసి నాయకులకు పంపిణీ చేశారు.



పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.తదుపరి పిల్లుట్లరోడ్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



మొగల్రాజపురంలో..

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు కార్యాలయం వద్ద ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొండా ఉమ గారు మాట్లాడుతు ఆ మహానుభావుడు రచించిన ప్రపంచంలోని దేశాలలో కెల్లా పటిష్టమైన రాజ్యాంగ వ్యవస్థ భారతదేశంలోనే ఉన్నది అని, దానికి కారణం అంబేద్కర్ అని, ఆ మహానుభావుని స్ఫూర్తితో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి కూడా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని తెలిపారు..



నందిగామ పట్టణం గాంధీ సెంటర్‌లో..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా తెదేపా ఎస్సీ నేతలు, పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతలు, కార్యకర్తలతో కలసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బహుముఖ ప్రజ్ఞాశాలి, న్యాయ, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. దేశ రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి. వాటికి గట్టి పునాదులు వేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. దళిత ద్రోహి జగన్ రెడ్డి. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఈ నాలుగేళ్ల కాలంలో దళితులను మోసం చేస్తూనే ఉంది. జగన్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలకు రద్దు చేసిన పథకాలు చూస్తే వేల కోట్ల సబ్ నిధులు దారిమళ్లింపు.ఎస్సీ ,ఎస్టీ కార్పొరేషన్ల బ్యాంకు లింక్ లోన్లు రద్దు . భూమి కొనుగోలు పథకం రద్దు చేశారని విమర్శించారు.



జగ్గయ్యపేట పట్టణంలో

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 132 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెదేపా శ్రేణులతో కలిసి టీడీపీ జాతీయ కోశాధికారి %డ% జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య గారు పాల్గొని ముందుగా క్రిస్టియన్ పేటలోని ఇందిరా గాంధీ బొమ్మ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి, క్రిస్టియన్ పేట మెయిన్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం సాయిబాబా గుడి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



సమాజం కానీ దేశం కానీ అభివృద్ధి జరిగింది, అన్న దానికి కొలబద్ద ఆ సమాజంలో ఉన్న మహిళలకు సమానత్వం ఉందా లేదా అని చూస్తే చెప్పగలమని అంబేద్కర్ చెప్పేవారని అన్నారు.
- ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే

## అంబేద్కర్ చిరస్మరణీయులు : మాలేపాటి



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న స్వర్గీయ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కావలి పట్టణ ఏరియా ఆసుపత్రి ఎదురుగా ఉన్న విగ్రహం వద్ద కావలి నియోజకవర్గ టీడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో పాల్గొన్న టిడిపి శ్రేణుల హర్ష ధ్వానాల మధ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.. అమర్ రహే అంబేద్కర్ అనే నినాదాలు చేశారు. ముందుగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ భారతీయ సమాజంలో దళితుల హక్కుల కోసం, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా శ్రమించిన సంఘసంస్కర్త, భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఆ మహనీయునికి ఘనమైన నివాళులు అర్పించారు. తదుపరి ఇంచార్జ్ సుబ్బానాయుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయసాధనకు అంకితమవుతూ ఆయన దివ్య స్మృతికి ఘన నివాళులు తెలియజేశారు. భారత రాజ్యాంగ పితామ హుడు, భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన దీన జన బాంధవులు స్వర్గీయ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని ఈ సందర్భం గా తెలియజేశారు. అనంతరం కావలి ఏరియా హాస్పిటల్ కి వెళ్లి రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు.

## తెలుగుదేశం పార్టీలో చేరికలు



తెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చి, చంద్రబాబు నాయుడు నాయకత్వం మీద నమ్మకంతో బాపట్ల మండలం, ఈతేరు గ్రామం, దాసు నగర్ కు చెందిన వైసీపీ నాయకులు బత్తుల మధు, కట్ట సురేష్ ఆధ్వర్యంలో దాదాపు 15 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరడానికి ముందుకు రాగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ వారందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ, దళిత జాతి ముద్దుబిడ్డ డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా నేడు ఇంతమంది పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉంది. బాపట్ల నియోజకవర్గంలో రోజురోజుకు తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుంది. మనమంతా ఇలాగే కలిసికట్టుగా పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో మనం ఘన విజయం సాధించడం ఖాయం. వైసీపీ విధానాలు నచ్చక వారి అరాచక పాలనతో ప్రజలాంత విరక్తి చెందారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మరలా రాష్ట్రం గాడిన పడుతుంది అని అందరూ భావిస్తున్నారు.

## కుప్పంలో రాబోవు ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీతో చంద్రబాబు గెలుపు : కంచర్ల శ్రీకాంత్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్సీ కందుకూరు, రాబోవు శాసనసభలో కుప్పం నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీతో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఘన విజయం సాధిస్తాడని తూర్పు పట్టభద్రుల రాయలసీమ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా కుప్పంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్‌గా పార్టీ నియమించిన సందర్భంగా కుప్పంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా లక్ష్మీపురం లో ఉన్న వరదరాజుల స్వామి దేవస్థానం, శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం లలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడి నుంచి భారీ ర్యాలీతో అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అడుగడుగునా విజయోత్సాహంతో కార్యకర్తలు ఉరకలు వేశారు.బస్టాండ్ సెంటర్లో మీటింగ్ నిర్వహించారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గజమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీడాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనిఅన్నారు.

## భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి అంబేద్కర్ : అబ్దుల్ అజీజ్



భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. మహిళలకు సమానత్వ బిల్లును ఆమోదించలేదని తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించిన ఏకైక నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు. బడుగు బలహీన వర్గాల పార్టీ, దళితులను అక్కున చేర్చుకునే పార్టీ తెలుగుదేశం పార్టీ అని షేక్. అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ మరియు నగర నియోజకవర్గాల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉయ్యాల జగన్ మోహన్, అరవ కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి, ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి మిఠాయిలు పంచిపెట్టారు.అనంతరం నగరంలో వీఆర్సీ కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ మహానుభావులందరూ భారతదేశ స్వాతంత్రం కోసం మానవతా విలువల కోసం మనుషుల సమానత్వం కోసం పోరాడారని, అవి మనమందరం వారి జీవితాల నుంచి నేర్చుకోవాల్సిన అంశాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తి అంబేద్కర్ : నూకసాని



బడుగు బలహీన వర్గాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పోరాడాలని తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు. శుక్రవారం బీసీ సెల్ అధ్యక్షుడు నందికనుమ బ్రహ్మయ్య అధ్యక్షతన ఒంగోలు పార్లమెంట్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా బీసీ కార్యవర్గ సమావేశం జరిగింది. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డా.బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ కలసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం ప్రకాశం జిల్లా బీసీ కార్యవర్గ సమావేశం జరిగింది.



హనుమంతుని పాడులోడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 132 జయంతి సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి మరియూ మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య ఎస్సీ సెల్ అధ్యక్షుడు యర్రయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంబేద్కర్ రాజ్యాంగానికికట్టుబడి ఉంటామని తెలియజేయడం జరిగినది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

> ఎమ్మెల్యేలు ఇంటింటికి వచ్చి బలవంతంగా స్టిక్కర్లు అతికిస్తున్నారు. తిరిగి వాళ్లు దాడి చేస్తే పరిస్థితి ఏంటి? ఎమ్మెల్యేలు స్టిక్కర్లు తీసుకువచ్చి వాళ్లకు ఇష్టమున్నా లేకున్నా గోడలకు అతికిస్తున్నారు.
>
> - భూమా అఖిలప్రియ, మాజీ మంత్రి



# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి ఘనంగా నివాళులు



బనగానపల్లె పట్టణంలో..

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



నిరంతరం సామాజిక దళిత గిరిజన బిసి మైనార్టీల అభ్యుదయం కోసం శ్రమించే కుటుంబం పరిటాల కుటుంబం. ఈ రోజున భారత రాజ్యాంగం నిర్మాత అలుపెరుగని సామాజిక వారిది బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్థిక రాజకీయ సామాజిక వేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్ ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుజ్జుల వెంకటేష్, సాకే వీర మారుతి, గుజ్జుల గంగాధర్, అనిల్ నారాయణస్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు మండలంలో..

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గడిపూడి నారాయణస్వామి రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి బండి పరశురాము రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రామసముద్రం మండల బస్టాండ్ కూడలిలో.. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మదనపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ దొమ్మలపాటి రమేష్.



గట్టు, బి.కొత్తకోట మండలం, తంబళ్లపల్లె నియోజకవర్గంలో..

బి.కొత్తకోట మండలం గట్టు గ్రామం నందు గ్రామ కమిటీ అధ్యక్షుడు గట్టు రెడ్డెన్న, మండల తెలుగు యువత అధ్యక్షుడు గట్టు అంజి ఆధ్వర్యంలో.. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ ను కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు.



మైదుకూరు బస్టాండ్ సర్కిల్ లో..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా, మైదుకూరు బస్టాండ్ సర్కిల్ వద్ద గల ఆయన విగ్రహానికి . పూలమాల తో సత్కరించి,ఘనగంగా నివాళి అర్పించిన మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ గారు..కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..



పాణ్యం లో..

భారత రాజ్యాంగ రూపకర్త,భారత రత్న దళిత బహుజన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు డా బిఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఈరోజు గౌరు నివాసం లో టీడీపీ శ్రేణులతో కలిసి అంబేడ్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పాణ్యం మాజీ శాసన సభ్యురాలు గౌరు చరిత రెడ్డి, నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, ఈ కార్యక్రమం లో కల్లూరు అర్బన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వార్డ్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి బికె పార్థసారధి పరామర్శ



పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం కొండంపల్లి గ్రామానికి చెందిన శ్రీరాములు నాయక్ కుటుంబసభ్యులు ఇంటికి వైసీపీ నాయకులు స్టిక్కర్లు అతికిస్తుండగా మీరు ఏమి చేశారని స్టికర్ అతికిస్తున్నారు మా ఇంటికి ఎటువంటి పథకాలు రాలేదు. వికలాంగ పెన్షన్ పెంపు పై ప్రశ్నించగా, స్టిక్కర్లు అతికించకూడ దని ప్రశ్నించగా శ్రీరాములునాయక్ కుటుంబం పై స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు దాడి చేయగా ఈ రోజు ఆ గ్రామానికి వెళ్లి శ్రీరాములు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పిస్తూ అధైర్య పడకండి అండగా మేముంటాం తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలియజేసిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇందార్జి బికె. పార్థసారథి, మండల కన్వీనర్ సిద్దయ్య, సర్పంచ్ శ్రీనివాసులు, గుటూరు సుబ్బరాయుడు, మరువపల్లి రాము, మాజీ ఎంపీటీసీ తిప్పన్న, మాజీ సర్పంచ్ నరసింహులు, హనుమంతు నాయక్, ముత్యాల నాయక్, రాజు నాయక్, నాగరాజు నాయక్, తదితరులు.



"స్వతంత్ర సమరయోధుడు. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పిస్తున్నాను. సమాజంలో ఆధిపత్య ధోరణులపై అలుపెరుగని పోరాటం చేశారు. వివక్షని రూపుమాపడానికి జీవితాంతం ఓ యుద్ధమే చేశారు.- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి








# రాజ్యాంగ నిర్మాత అడుగుజాడల్లో నడుద్దాం: టిడిపి

భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ కోవిదుడు, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన సమసమాజ స్వాప్నికుడు, భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా టీడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటాలకు, విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు. అంబేద్కర్ జాతికి చేసిన సేవలు కొనియాడారు. ఆయన అడుగు జాడల్లో నడవాలని, రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు కావాలని ఆకాంక్షించారు.

### కళ్యాణదుర్గంలో..

కళ్యాణదుర్గం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, సీనియర్ నాయకుడు చౌళం మల్లికార్జున, యువ నాయకుడు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా కళ్యాణదుర్గం పట్టణం ఎన్టీఆర్ భవన్ వద్ద తెలుగుదేశం పార్టీ స్థాపకుడు, ఆంధ్రుల ఆరాధ్యదైవం నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆర్జీ శివశంకర్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజనేయులు, మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ డీకే రామాంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ళ వెంకటేశులు, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి వాల్మీకి ప్రియాంక, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు వైపీ రమేష్, మాజీ ఎంపీపీ రాయల శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, హరికృష్ణ, డీఎన్ మూర్తి, గడ్డం రామాంజనేయులు, మల్లిపల్లి నారాయణ, అన్వర్, సాయినాథ్, ఊటంకి రామాంజనేయులు, శ్రీధర్, ఇటుకల రామాంజనేయులు, పాలబండ్ల రామన్న, దాసరి గోపి, ఆర్కే రాజా, గోళ్ళ రాము, బోర్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### పెనుకొండలో...

శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం, పెనుకొండ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు.పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి టీడీపీ జిల్లా అధ్యక్షులు బి. కె. పార్థసారథి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత సంఘ నాయకులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### పత్తికొండలో...

పత్తికొండ నియోజకవర్గం రెవిన్యూ డివిజనల్ కేంద్రమైన పత్తికొండ పట్టణంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పత్తికొండ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కె. ఇ. శ్యాంబాబు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ఉచ్చీరప్ప, సోమ్లు నాయక్, లోకనాథ్, పెద్దహుల్తి మాజీ సర్పంచ్ తిప్పన్న, బి. టి గోవిందు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### నందిగామలో...

నందిగామ పట్టణం గాంధీ సెంటర్‌లో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా టిడిపి ఎస్సీ నేతలు, పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతలు, కార్యకర్తలతో కలసి టీడీపీ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య డాక్టర్. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు.

### మాడుగులలో...

మాడుగుల అంబేద్కర్ కాలనీ వద్ద డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జి కుమార్ పాల్గొని. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. బాల్యంలోనే అడుగు అడుగున బాధలకు, అవమానాలకు గురై జీదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషితో స్వీయ ప్రతిభతో భారతదేశంలో కేంద్ర మంత్రి పదవిని అలంకరించిన మహోన్నత వ్యక్తి శ్రీ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈయన అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతగానో శ్రమించారు. దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత సర్వ సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారతదేశాన్ని లౌకిక, గణతంత్ర ప్రజాస్వామిక రాజ్యాంగ తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుచరించిన కార్యశరణ మహోన్నతమైందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆధునిక భారతదేశ కోసం అలుపెరిగిని పోరాటం చేసిన ఆర్థికవేత్త, రాజకీయవేత్త, భారతరత్న డా. బిఆర్ అంబేద్కర్ అన్నారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చాక ఈయన మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారన్నారు.

### భీమవరంలో...

భీమవరం తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు అధ్యక్షతన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమాన్ని భీమవరం టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో పుట్టి తన ప్రజ్ఞా మేదస్సుతో స్వయం కృషితో అత్యుత్తమ స్థానాన్ని అలంకరించిన మానవతావాదని అని వారి సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, మెరగాని నారాయణమ్మ, మామిడిశెట్టి ప్రసాద్, ఎద్దు ఏసుపాదం, మైలాబత్తుల ఐజాక్ బాబు, చల్లబోయిన సుబ్బారావు, యాళ్ళ వెంకటేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

### అంగళ్ళులో..

భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా సేవకు అంకితమవు తామని టీడీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్ అన్నారు. శుక్రవారం కురబల కోట మండలం అంగళ్ళ టీడీపీ కార్యాలయం లో 132 వ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి భారత రత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహా నీయునికి ఘన నివాళులు అర్పిస్తూ, సమాజం లోని అసమానతలను తొలగించేలా, చట్టాలను రాజ్యాంగంలో పొందు పరిచిన మహా మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు.







# సంపాదకీయం

పార్టీ పాటలు

## బడుగుల సంక్షేమం పట్ల అలక్ష్యం

సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయం సాధించాలని, స్థితిగతులలోనూ అవకాశాలలోనూ ఉన్న అంతరాలను తొలగించాలని, బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీల విద్యా, ఆర్థిక అవసరాలను తీర్చడంలో ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మన రాజ్యాంగ స్పష్టంగా చెబుతోంది. రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాల సాధన దిశగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రక్షణ చట్టాలు, సంక్షేమ, అభివృద్ధి పథకాలను రూపొందించుకుంటూ వచ్చాయి. అవి వారి జీవితాలకు రక్షణగా మారాయి. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వెనుకబడిన వర్గాల అవసరాలను చూడాల్సిన బాధ్యత నుంచి అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం తప్పుకుంటున్నట్టు భావించాలి. వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసిందనే చెప్పాలి. రాష్ట్రంలో అమలవుతున్న 27 ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను రద్దుచేసి వారి రక్షణ కవచనాన్ని తొలగించే కుట్ర చేస్తోంది. ఈ విషయాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే ఆ పథకాలు దుర్వినియోగమయ్యే అవకాశం ఉందని, అందువల్లే రద్దు చేస్తున్నట్లుసర్కారు సమర్థించుకుంటున్నది. తాము అమలు చేస్తున్న నవరత్నాల పథకాల్లో అత్యధిక లబ్ధిదారులు ఎస్సీ,ఎస్టీ లేనని కాబట్టి ఈ ప్రత్యేక పథకాల అవసరం లేదని వైసిపి సర్కారు వాదిస్తున్నది. గత మూడున్నర ఏళ్ల కాలంలో వారు అమలు చేస్తున్న ఏ పథకం చూసినా తాత్కాలిక అవసరాలను మాత్రమే తీరుస్తున్నాయి తప్ప, వారు సొంతంగా ఎదగడానికి ఉన్నత చదువులు చదువుకోవడానికో అవసరమైన ఆర్థిక సాయం మాత్రం అందించడం లేదు. ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ ని మాల, మాదిగ, రెల్లికుల కార్పొరేషన్లుగా వైసిపి ప్రభుత్వం విడగొట్టింది. కానీ వాటికి నిధులు మాత్రం కేటాయించలేదు. కులాల వారీగా సంక్షేమ పథకాలు అమలు చేసే క్రమంలో కూడా ఈ కార్పొరేషన్ లకు భాగస్వామ్యం కల్పించడం లేదు. వైసిపి తన పదవీకాలంలో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి ఆర్థిక సహాయం చేసిన దాఖలాలు లేవు ఓసి, బీసీలు మాదిరిగానే ఎస్సీ, ఎస్టీలు బ్యాంకు నుంచి సాధారణ రుణాలనే తీసుకుంటుంటే, ఆ రుణాలే కార్పొరేషన్ ఇచ్చినట్టు ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం విచారకరం. గతంలో సంక్షేమ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు చేసేవారు. రాయితీపై వృత్తిదారులకు ఆయా పథకాల ద్వారా సామాగ్రి అందించేవారు. అవన్నీ ఏమీ లేవు కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా ఎస్సీ ఎస్టీ యువతకు ఉపాధి కల్పించే ప్రయత్నాలకు వైసీపీ సర్కార్ గండి కొడుతున్నది. స్వయం ఉపాధి పథకాలను నీరుగార్చి వారిని వ్యాపారంలో రంగంలోకి రాకుండా వైసిపి ప్రభుత్వం అడ్డుకుంటున్నది. అదేవిధంగా విదేశీ, విద్యా సహాయం ప్రస్తుతం పేద విద్యార్థులకు దక్కడం లేదు. నవరత్నాలతో వచ్చే డబ్బులు మూడు పూటలా అన్నం తినవచ్చు గాని రాజ్యాంగంలో చెప్పినట్టుగా సామాజిక, ఆర్థిక న్యాయం జరగడం మాత్రం కలే అవుతుంది. రాజ్యాంగ స్ఫూర్తి నెరవేరాలంటే నవరత్నాలు తోడుగా గతం నుంచి అమలు చేస్తున్న పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను తీసుకొని రావాలి అలా కాకుండా ఉన్న కాలు ఉన్న పథకాలను రద్దు చేయడమే జగన్ ప్రభుత్వం పనిగా పెట్టుకోంది. ఇటువంటి ప్రభుత్వం నుంచి బలహీన వర్గాలకు ఇంకేం న్యాయం జరుగుతుందో ఆలోచించవలసిన అవసరం ఉంది.

## ప్రభావిత శక్తి ఉన్న వారినే గుర్తింపు వరిస్తుంది !

సమర్థులే రాణిస్తారు.. నిపుణులకే డిమాండ్ విశ్వశనీయతకే విలువ .. మన సమాజంలో చాలా మంది గుర్తింపు కోసం తపిస్తుంటారు. తమను ఇంటా, బయటా ఎవరూ పట్టించుకోవడం లేదని బాధపడుతుంటారు. వృత్తి, ఉద్యోగాలలో కొందరు తమకు తగిన అవకాశాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తుంటారు. అభద్రత,అస్థిరత, గందర గోళం, వ్యాకులతకు గురవుతుంటారు. రాజకీయాలలో కూడా కొందరు గుర్తింపు సమస్యను ఎదుర్కంటుంటారు. తమకు తగిన పదవి రాలేదని, తమకు ఎవరో అడ్డు పడుతున్నారని అంటుంటారు. అయితే తాము అనుకున్న స్థాయికి ఎదగ లేక పోవడానికి తమ లోపాలే కారణమని మాత్రం అంగీకరించరు . విజయానికి అడ్డదారులు లేవంటే సమ్మతించరు. కర్మ సిద్ధాంతం,అదృష్టాన్ని నమ్ముకుని కాలం వెళ్లదీస్తుంటారు. ఒక్కోసారి ఆత్మన్యూనత, పరనిందకు పాల్పడుతుంటారు. అయితే సానుకూల దృక్పథం, ప్రభావిత వ్యక్తిత్వం ఉన్న వారు మాత్రమే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారని నిర్వహణా రంగ నిపుణులు అంటుంటారు. ఆశలు ఉంటే చాలదని, అందుకు తగ్గ అర్హతలు పెంపొందించుకోవాలని సూచిస్తున్నారు. వ్యాపార రంగంలో అయితే బ్రాండింగ్ అంటుంటారు. సామాజిక వ్యవస్థలు, రాజకీయాలలో దీనినే ప్రభావశీల శక్తిగా నిర్వచిస్తుంటారు. సమాజాన్ని దర్శిస్తే మనకు ఇది అర్థం అవుతుంది. గురువారం మేము రొంపిచెర్ల వెళుతూ టిఫెన్ కోసం చిన్నగొట్టిగల్లు వద్ద రోడ్డు పక్కన ఉన్న చిన్న సెంటర్ వద్ద ఆగాము.అక్కడ చాలా మంది కార్లలో వచ్చి అగి టిఫెన్ చేయడం చూసి ఆశ్చర్యం వేసింది.60 ఏళ్ల వయసున్న రాజమ్మ, ఆమె కోడలు ఆ చిన్న హెూటల్ నడుపుతున్నారు. ఇడ్లీ దోశలు ఆకుల్లో పెట్టి పెట్టి అందిస్తున్నారు. అయినా అక్కడ పెద్దపెద్ద వారు నిలబడి తినడానికి కారణం అద్భుతమైన రుచి అన్నది తిన్న తరువాత అర్థం అయ్యింది. అలాగే వారి మాట తీరు, మర్యాద, చకచకా అడిగింది అందించడం ఆకట్టుకున్నది. అక్కడ రాజమ్మ సెంటర్ టిఫిన్ కు ఒక బ్రాండ్ ఇమేజ్ వచ్చింది. బ్రాండింగ్ అన్నది కార్పోరేట్ రంగ సంస్థలకు మాత్రమే కాదన్నది అర్థం చేసుకోవాలి. కాబట్టి తమను ఎవరూ గుర్తించడం లేదని బాధ పడే రాజకీయ పార్టీల కార్యకర్తలు ముందు తమకు అంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ను సృష్టించు కోవాలి. రాజకీయ రంగంలో వస్తున్న మార్పులు, దృష్టి కోణం తెలుసుకోవాలి అంటే తమను తాము సమర్థులుగా, ప్రభావశీలురుగా నిర్మాణం చేసుకోవాలి. తమ నైపుణ్యాలను ప్రదర్శించి ఆకట్టుకోవాలి. ఇతరులు తమ మీద ఆధారపడేలా డిమాండ్ సృష్టించాలి. దీనికి స్వీయ అవగాహన, విశ్లేషణ, నిర్మాణం అవసరం. అలాగే కొన్ని వ్యక్తిత్వ లక్షణాలను పెంపొందించు కోవాలి. సానుకూల దృక్పథం, ఆకట్టుకునే ప్రవర్తన ,భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను సంతరించుకోవాలి. క్రమ శిక్షణ, సమయపాలన, అంకిత భావం, ఉద్వేగ నియంత్రణ అలవర్చుకోవాలి. లక్ష్య నిర్దేశం, సాధన మార్గాలను తెలుసుకోవాలి. పరస్పర సంబంధాలు, మానవ సంబంధాల నిర్వహణలో మెళకువలు నేర్చుకోవాలి. తనలోని లోపాలు తెలుసుకుని సరిదిద్దుకోవాలి. జ్ఞానం, వికాసం, సమస్యల పరిష్కార శక్తి, యుక్తులను నేర్చుకోవాలి. తమలోని ప్రత్యేకతకు అనుగుణమైన రంగాన్ని ఎంచుకుని తమను తాము సానబటుకోవాలి. చైతన్యం,సామర్థ్యం, నైపుణ్యం, చురుకుదనంతో ఇతరులు తమపై ఆధారపడేలా చేసుకోవాలి. విజేతలు ఎవరు భిన్నమైన పనులు చేయరు. చేసే పనిని భిన్నంగా చేస్తారు అంటారు నిపుణులు. అందుకే సృజనాత్మకంగా.కొత్త కోణంలో ఆలోచించడం నేర్చుకోవాలి. దీనికి మంచి సాహిత్యం చదవడం, సమకాలీన సమాజాన్ని అధ్యయనం చేయడం, అవసరమైన శిక్షణ పొంది సామర్థ్యం,నైపుణ్యాలను పెంచుకోవడం చాలా అవసరం. ప్రతి రంగంలోనూ నిపుణులకు మంచి డిమాండ్ ఉంటుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, సామాజిక దృష్టి, ప్రజా సంబంధాలు ప్రతి రంగంలోనూ ఎదుగుదలకు సోపానాలుగా మారుతాయి. విశ్వసనీయత, విధేయత వ్యక్తికి విలువ చేకూరుస్తాయి. ప్రలోభాలు, కాకాల వల్ల తాత్కాలిక ప్రయోజనాలు చేకూరినా దీర్ఘకాలం నిలబడవని గుర్తించాలి. కాబట్టి స్వీయ నిర్మాణంపై శ్రద్ధ చూపితే గుర్తింపు అందివస్తుంది.



- డాక్టర్ ఎస్ బి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి

## మూడెకరాల కోసం గీతంపై కక్ష సాధింపా?



గీతం విశ్వవిద్యాలయం చుట్టూ అర్ధరాత్రి పోలీసులను మోహరించడం ఘోరమని టిడిపి నేత , మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. 3 ఎకరాల స్థలం స్వాధీనం చేసుకోడానికి ఇంత రాద్ధాంతం చేస్తారా.... గీతం స్థలం విషయంలో కోర్ట్ లో 2020 అక్టోబర్ లో స్టే కూడా వచ్చింది. పరిక్షలు రాస్తోన్న సమయంలో వారిని భయాందోళనలకు గురిచేస్తారా. వెయ్యి మంది పోలీసులతో హడావిడి చేయడం దేనికి ఆరు నెలల తర్వాత నీవు ఎక్కడ వుంటావో తెలీదు. కోడి కత్తి కేసు డ్రామా అని ఎన్ఐఏ తేల్చింది...నీకు సిగ్గుందా...ఇన్నాళ్లూ అబద్ధాలు ప్రచారం చేస్తావా. ఒక దళితుడ్ని జైల్లో పెట్టించి, హర్ష మీద తోసి టిడిపి మీద తోసి సానుభూతి పొందాలని చూస్తావా. కోడి కత్తి కేసు బాగోతం బైటకు వచ్చేసరికి అందరి దృష్టి మరలించేందుకు గీతం పై పోలీసులను పంపుతారా. బాబాయ్ హత్య కేసుకూడా త్వరలో బైటకు వస్తుంది. కులం మీద కుట్ర చేస్తావా......ఒక కులాన్ని టార్గెట్ చేస్తూ వేధింపులకు పాల్పడతావా. గీతం స్థల వివాదంపై కోర్ట్ లో స్టే వుంది...అలాంటపుడు అర్ధ రాత్రి పోలీసులతో ఎలా చొరబడతావు. భీమిలి టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజుబాబు మాట్లాడుతూ కోడి కత్తి కేసులో వాస్తవాలు వెలుగులోకి రావడంతో గీతం పైకి వెళ్లి దృష్టి మరలుస్తారా. స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం బిడ్ కు సిద్ధపడటం జగన్ కు సిగ్గుచేటు. ఆ వైఫల్యాన్ని దృష్టి మరల్చాలని గీతం మీదకు వస్తావా. రుషికొండ పై అక్రమ తవ్వకాలపై అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ తప్పు పట్టడాన్ని జీర్ణించుకోలేకపోయావు అని విమర్శించారు. అందుకే దృష్టి మళ్లింపు రాజకీయాలు చేస్తావా అని మండిపడ్డారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



కోడికత్తి డ్రామా అని తేలిపోయింది. ఘటనలో నేరపూరిత కుట్రకోణం లేదు. టిడిపితో సంబంధంలేదని స్పష్టీకరణ. అభియోగాలన్నీ కట్టుకథలే. ఇప్పుడు ఎన్ఐఏ తేల్చి చెప్పింది అదే. కోడికత్తి, బాబాయ్ హత్య జగన్నాటకమేనా...

- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



## దేశం గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

భారతదేశం గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. ఉయ్యూరులో జరిగిన అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహెూన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారని, అలాంటి మహానుభావుడు ఒక కులానికో, ఒక మతానికో, ఒక ప్రాంతానికో నాయకుడు కాదని, భారతదేశంలోని అన్ని వర్గాల వారు ఆరాధించ వలసినటువంటి నాయకుడని, ప్రపంచ మేధావి అయినటువంటి ఆయన్ని ప్రతి ఒక్క భారతీయుడు కూడా గౌరవించి, ఆయన చూపిన మంచి మార్గంలో మనమందరం నడవాలన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సగర సాధికార రాష్ట్ర అధ్యక్షులు జంపన వీర శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రాజులపాటి ఫణి, పదో వార్డ్ కౌన్సిలర్ పల్యాల శ్రీనివాస్, 12వ వార్డు అధ్యక్షులు బూరెల నరేష్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు చౌటుపల్లి భాగ్యరాజ్,తెదేపా నాయకులు కాగిత కొండ, నడిమింటి పైడయ్య, కటారి తిరుపతిరావు,గణేష్,శ్రీను, యేసు పాదం తదితరులు పాల్గొన్నారు

# సర్పంచులెవ్వరు పంచాయతీల విద్యుత్ బిల్లులు చెల్లించవద్దు

### బాబు రాజేంద్రప్రసాద్, లక్ష్మీ ముత్యాలరావు

సర్పంచులేవ్వరు పంచాయతీల విద్యుత్ బిల్లుల చెల్లించవద్దని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం లక్ష్మీ ముత్యాలరావులు తెలిపారు. తాడిగడపలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ సర్పంచుల మరియు పంచాయతీరాజ్ ఛాంబర్‌ల ప్రెస్ మీట్ లో ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచుల పట్ల జగన్మోహన్ రెడ్డి యొక్క నిరంకుశత్వాన్ని ఖండించారు.

ఈ సందర్భంగా బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 12918 గ్రామపంచాయతీల సర్పంచులు ఎవ్వరు పంచాయతీల కరెంట్ బిల్లులు కట్టవద్దని, ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి 14, 15 వ ఆర్థిక సంఘాల ద్వారా పంచాయతీలకి పంపించిన రూ.,8660 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించి తన సొంత అవసరాలకు వాడివేసుకుందన్నారు. అదేమంటే ఆ డబ్బులు కరెంటు బకాయిల కింద జమ చేసుకున్నామని చెబుతూనే, మరలా కరెంట్ బిల్లులు కట్టమని సర్పంచ్ల పై అధికారులు ఒత్తిడి తీసుకొస్తున్నారన్నారు.అయినా అసలు గత ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు ఉచిత విద్యుత్న ఇచ్చారని, ఈ ప్రభుత్వం దానిని విస్మరిస్తూ ఏవో కుంటి సాకులు చెబుతూ పంచాయతీలకు కేంద్రం పంపిన నిధులు అన్నీ కూడా దారి మళ్ళీ ఇస్తుందని, గతంలో రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన 8660 కోట్లను వెంటనే మా పంచాయతీల ఖాతాల్లో జమ చేయాలని, అలాగే గ్రామపంచాయతీల ఖాతాల్లో ఉన్న అన్ని రకాల నిధులను కరెంటు బిల్లుల క్రింద జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. లేదంటే మా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం మా సర్పంచులను పూర్తిగా నిధులు, విధులు లేకుండా ఉత్సవ విగ్రహాలు లాగా మార్చి వేసిందన్నారు. మా నిధులు మా గ్రామ పంచాయతీల




ఖాతాల్లో జమ చేయకుంటే, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు.

అదేవిధంగా మా ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం యొక్క డిమాండ్లు

1) సర్పంచుల నిధులు ,విధులు, అధికారాల సాధన కోసం మరియు కేంద్ర ప్రభుత్వం 14 ,15వ ఆర్థిక సంఘం ద్వారా 12918 గ్రామాల సర్పంచులకు పంపిన రూ.,8660 కోట్ల రూపాయలు తిరిగి సర్పంచుల ఖాతాల్లో జమ చెయ్యాలి.

2) గ్రామ సచివాలయాలను, వాలంటీర్లను సర్పంచుల ఆధ్వర్యంలోకి తీసుకురావాలి.

3) సర్పంచులకు , ఎంపీటీసీ లకు రూ:15 వేలు - అలాగే ఎంపీపీ లకు, జడ్పీటీసీ లకు రూ.,30000 వేలు గౌరవ వేతనం ఇవ్వాలి.

4) ఉపాధి హామీ నిధులు కూడా గతంలో మాదిరే సర్పంచులకు ఇవ్వాలి.

5) పాత పద్ధతిలోనే పంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి.

6) గత మూడు న్నర సంవత్సరములుగా రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిన గ్రామపంచాయతీల బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలి.

ఇలా న్యాయబద్ధమైన మా 12 డిమాండ్ల సాధన కోసం రాజకీయాలకతీతంగా రాష్ట్రంలోని సర్పంచులందరినీ కలుపుకొని ఉద్యమాలు ఉధృతం చేస్తామని రాజేంద్రప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# గీతం యూనివర్శిటి గోడలు కూల్చడం దుర్మార్గం: అచ్చెన్నాయుడు

కోడి కత్తి డ్రామా బట్టబయలవడంతో ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్ మళ్ళీ విధ్వంసానికి పూనుకున్నారని, చదువుల తల్లి గీతం యూనివర్సిటీ పై జగన్ కి అంత కక్ష్య ఎందుకని టీడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా జగన్ విధ్వంసాన్ని కొనసాగిస్తూనే ఉన్నారన్నారు. గీతం యూనివర్సిటీ గోడలు కూల్చడం దుర్మార్గపు చర్య. కోడి కత్తి డ్రామాని న్యాయస్థానాలు బట్టబయలు చేయడంతో ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్ విధ్వంసానికి పూనుకున్నారన్నారు. చదువుల తల్లి గీతం యూనివర్సిటీ పై జగన్‌కు అంత కక్ష్య ఎందుకు ? టీడీపీ నేతల ఆస్తులు కూల్చడం, అక్రమ కేసులు పెట్టడం జగన్‌కు వ్యసనంగా



మారిపోయిందన్నారు. నియంతలు, నికృష్టులు పాలకులైతే పరిపాలన ఇలానే ఉంటుందన్నారు.జగన్ ప్రభుత్వంలో నిర్బంధం, అణచివేతలు, వేధింపులు, రౌడీయిజం తారాస్థాయికి చేరిందన్నారు. అక్రమ నిర్మాణాలు అని అర్ధరాత్రి కూల్చివేస్తున్నారే, అధికారాన్ని అడ్డం పెట్టుకొని నాకది-నీకిది పద్ధతిలో నిర్మించిన హైదారాబాద్, బెంగుళూరు, ఇడుపుల పాయలలో నిర్మించిన రాజప్రసాదాలకు ఏం సమాధానం చెబుతారన్నారు. ప్రతిపక్షనేతల ఆస్తులు కూల్చుతున్న జగన్ అరాచక ప్రభుత్వాన్ని ప్రజలు కూల్చడం ఖాయం. టీడీపీ అధికారంలోకి వచ్చాక జగన్‌కి, వైసీపీ నేతలకు పరివర్తన పాఠాలు నేర్పిస్తామన్నారు.



# అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కన్నా

గుంటూరు: భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గుంటూరు లాడ్జి సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ నాయకుడు మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ పూలమాలవేసి నివాళు లర్పించారు. సంకల్పం బలంతో అసమానతలు అడ్డగోడలు తొలగించినా మహనీయులు బి. ఆర్. అంబేద్కర్ ప్రజల గుండెల్లో ఎప్పటికీ సజీవంగానే ఉంటారన్నారు.

సత్తెనపల్లి పట్టణంలో దళిత నాయకులు ఎల్ రవి గారి ఆధ్వర్యంలో "రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్" జయంతి సందర్భంగా మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు మరియు మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆళ్ల సాంబయ్య, మొక్కపాటి



రామచంద్రయ్య, షేక్ చిన్న అబ్దుల్లా, షేక్ బాబు, తోట శ్రీనివాసరావు, అబ్బూరు రమేష్, రాజాపాలెం మాజీ ఎంపీపీ నర్రా బాబురావు, అంచుల నరసింహారావు, తోట అంబిక తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

తమను తాము పెద్ద ఆర్థికవేత్తలుగా చెప్పుకునేవారు, బడా వ్యాపారవేత్తలకు రుణాల కోసం ఫోన్లు చేసి ఒత్తిడి చేసినవారు ఇప్పుడు 'ముద్ర' పథకాన్ని అవహేళన చేస్తున్నారని, పేదల సత్తా ఏమిటో వారికి అర్థం కాదని ఆయన విమర్శించారు.

- నరేంద్రమోదీ, ప్రధానమంత్రి



# రాజస్థాన్ రాజీకి 'నాథుడు'!

- ఎంపీ సీఎం మధ్యవర్తిత్వం
- సచిన్‌తో చర్చలు

రాజస్థాన్ కాంగ్రెస్‌లో లుకలుకల నేపథ్యం లో రాజీ ఫార్ములా కోసం మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్‌ను అధిష్ఠానం నియమించింది. ఆయనతో పాటు కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇన్‌చార్జి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ కూడా ఈ రాజీ బృందంలో ఉన్నారు. ఈ బృందం గురువారం సచిన్ పైలట్‌ను కలిసింది. మాజీ డిప్యూటీ సిఎం తన పక్షాన వాదనలు వినిపించారు. తన నిరాహార దీక్ష కేవలం అవినీతిపై చర్య కోసం మాత్రమే ఉద్దేశించిందని, 'పార్టీ వ్యతిరేకం"కాదని వారికి పైలట్ స్పష్టంచేశారు. వసుంధర రాజే పాలన అవినీతికి వ్యతిరేకంగా సచిన్ పైలట్ నిరాహార దీక్ష చేసిన తర్వాత కమల్ నాథ్ రాజస్థాన్‌లో 'ట్రబుల్ షూటర్' ఆడటానికి సిద్ధమయ్యారు. గతంలో వసుంధర రాజే హయాంలో జరిగిన అవినీతిపై చర్య తీసుకోవాలని కోరుతూ జైపూర్‌లో సచిన్ పైలట్ రోజంతా నిరాహార దీక్ష చేసిన తర్వాత పార్టీ రాజస్థాన్ యూనిట్‌లో తలెత్తిన పరిస్థితులను పరిష్కరించడంలో



మధ్యవర్తి పాత్ర పోషించడానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కమల్ నాథ్‌ను పార్టీ నియమించింది. "సమావేశం స్నేహపూర్వకంగా జరిగినప్పటికీ దాని నుంచి కాంక్రీటు ఏమీ బయటపడలేదు" అని పరిణామాల గురించి తెలిసిన ఒక మూలం పీటీఐకి తెలిపింది. కాంగ్రెస్ రాజస్థాన్ ఇన్‌ఛార్జ్ సుఖ్‌జిందర్ సింగ్ రంధావా గురువారం ఉదయం పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేతో రెండు రోజుల్లో రెండోసారి రాజస్థాన్ సమస్యపై చర్చిం చారు. ఈ విషయంపై చర్చించేం దుకు రాహుల్ గాంధీని ఆయన నివాసంలో కూడా కలిశారు. వసుంధర ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతికి వ్యతిరేకం గా మాత్రమే ఆయన నిరాహార దీక్ష చేశా రని, దానిని "పార్టీ వ్యతిరేకం"గా పేర్కొన లేమని పైలట్‌కు సన్నిహితంగా ఉండే నాయకులు వాదించారు. అదానీ విషయంలోనూ, కర్ణాటక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అవినీతికి అండగా నిలుస్తోం దని, అందుకు అనుగుణంగానే పైలట్ చర్య జరిగిందని వారు పేర్కొంటున్నారు. "క్రమశిక్షణారాహిత్యం" విషయానికి వస్తే, గత సంవత్సరం శాసనసభా పక్ష సమావేశాన్ని నిర్వహించడం కోసం పార్టీ ఆదేశాన్ని ధిక్కరించిన గెహ్లాట్ విధేయు లపై ఎందుకు చర్యలు తీసుకోలే దనే ప్రశ్నలను పైలట్ వైపు కూడా లేవనెత్తింది. పైలట్‌కు, రాంధావాకు మధ్య ఎలాంటి భౌతిక సమావేశం జరగలేదని ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ నాయకత్వం విచిత్రమైన పరిస్థితిలో చిక్కుకుందని, ఈ సమస్యకు మధ్యేమా ర్గాన్ని కనుగొనాలని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. జైపూర్‌లో నిరాహార దీక్ష చేసిన ఒక రోజు తర్వాత పైలట్ బుధ వారం ఢిల్లీకి చేరుకున్నారు. 2018లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలిచి నప్పుడు గెహ్లాట్, పైలట్ ఇద్దరూ ముఖ్య మంత్రి పదవిపై ఆసక్తి చూపారు. కానీ కాంగ్రెస్ హైకమాండ్ గెహ్లాట్‌ను మూడో సారి అత్యున్నత పదవికి ఎంపిక చేసింది.

## భారత్‌కు వరల్డ్ బ్యాంక్ ప్రశంస

మహిళల సాధికారతలో ప్రపంచం దూసుకుపోతోందని ప్రపంచ బ్యాంక్ డేవిడ్ అధ్యక్షుడు మాల్పాస్ భారతదేశం ప్రయత్నాలను ప్రశంసించారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రమైన ఆసక్తి, ఆందోళనతో ఉన్నారని అన్నారు. గురువారం జరిగిన వసంత సమావేశాల సందర్భంగా ప్రపంచ బ్యాంక్ నిర్వహించిన 'మహిళలను వ్యవస్థాపకులు, నాయకులుగా సాధికారత కల్పించడం' అనే అంశంపై మాల్పాస్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర ప్యానలిస్టులతో కలిసి భారతదేశం, ప్రపంచంలోని మహిళల అభివృద్ధి, సాధికారత గురించి చర్చించారు. భారతదేశంలో మహిళల ఆర్థిక సాధికారత కోసం మోదీ ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరంగా వివరించిన సీతారామన్ ఒక ప్రశ్నకు సమాధానంగా, మహిళల కోసం మనం ఇప్పుడు చేస్తున్నదంతా కొనసాగించాలని సీతారామన్ అన్నారు. ప్రపంచబ్యాంకు బృహత్తర కార్యక్రమం ఉన్న భారతదేశంలో ప్రధాని మోదీ చేస్తున్న కృషిని మాల్పాస్ ప్రశంసించారు.

## ఎన్నికల వేళ వృద్ధులకు ఎంపీ ప్రభుత్వ గాలం



ఎన్నికల సంవత్సరంలో ఓటర్లకు తాయిలాల పేరుతో ఆకట్టుకునే యత్నాలకు దిగడం సర్వసాధారణం. ఇప్పుడు మధ్యప్రదేశ్ ప్రభుత్వం కూడా సీనియర్ సిటిజన్లను ఆకర్షించేందుకు ఉచిత తీర్థయాత్రల పథకాన్ని ప్రకటించింది. వృద్ధులను ఉచిత విమానయానంతో తీర్థయాత్రలకు తీసుకెళ్తామని ప్రభుత్వం ప్రకటించింది. వచ్చేనెల 21 నుంచి ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. ఇది జూన్ 2012లో పాలనాబాధ్యతలు స్వీకరిం చిన శివరాజ్ చౌహాన్ ప్రభుత్వం ఫ్లాగ్ షిప్ 'ముఖ్యమంత్రి తీర్థ దర్శన్ యోజ'నలో భాగంగా ఉంటుందని ఆ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు లబ్ధిదారులను రైళ్లలో వివిధ మత ప్రార్థనా స్థలాలకు తీసుకెళ్లేవారు. అయితే ఇప్పుడు దీనికి విమాన ప్రయాణం కూడా జోడించనున్నారు.

## బకాయిల కోసం కేంద్రం ఎదుట దేహి అనం : మమత

రాష్ట్రానికి రావలసిన కేంద్రం పెద్దమొత్తంలో పేరుకుపోయిన బకాయిలు 2024 వరకు విడుదల కేంద్రం చేయబోదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. అయితే ఆ మొత్తాన్ని క్లియరెన్స్ కోసం తాను కేంద్ర ప్రభుత్వం ముందు అడుక్కోనని తేల్చిచెప్పారు. 'మాకు చాలా బకాయిలున్నాయి. అవి ఇంకా ఢిల్లీ విడుదల చేయలేదు. 2024 వరకు నిధులు విడుదల చేయబడవని నేను విన్నాను. అయితే, నేను వారి ముందు అడుక్కోను. ప్రజల ఆశీసులతో



ముందుకు సాగడానికి ప్రయత్నిస్తా'నని స్పష్టం చేశారు. నగరంలోని అలీపూర్ ప్రాంతంలోని దక్షిణ ప్రాంతంలో రూ.440 కోట్లతో ఆధునిక ఇండోర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన 'ధనధన్యో' ఆడిటోరియం ప్రారంభోత్సవంలో సీఎం మాట్లాడారు.

## తప్పకుండా వెళ్తా : గోవా పోలీసుల నోటీసుపై కేజ్రీవాల్

2022 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ ఆస్తులపై అక్రమంగా పోస్టర్లు అంటించిన కేసుకు సంబంధించి పోలీసుల ఎదుట హాజరు కావడానికి తాను కచ్చితంగా గోవా వెళ్తానని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శు క్రవారం తెలిపారు. గోవా పోలీసుల నోటీసుపై కేజ్రీవాల్‌ను ప్రశ్నించగా 'నేను వెళ్తాను.. తప్పకుండా వెళ్తా'నన్నారు. గోవా పోలీసులు గురువారం కేజ్రీవాల్‌కు నోటీసు జారీ చేసి ఏప్రిల్ 27న హాజరు



కావాలని కోరారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పిసి) సెక్షన్ 41 (ఎ) కింద పెర్నెమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ దిలీప్‌కుమార్ హలార్నకర్ ఆప్ జాతీయ కన్వీనర్‌కు నోటీసు జారీ చేశారు.

## 11 వేలు దాటిన కోవిడ్ కొత్త కేసులు



గత 24 గంటల్లో దేశంలో 11,109 కొత్త కోవిడ్-19 కేసులు నమోదయ్యాయి. గురువారం నుంచి 7,830 కేసులు నమోదయ్యాయని శుక్రవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన రోజువారీ హెల్త్ బులెటిన్ తెలిపింది. మొత్తం దేశవ్యాప్తంగా 49,622 యాక్టివ్ కేసులున్నాయని పేర్కొంది.

## 'మోదీ' సాంస్కృతిక విజయాలపై డీడీ డాక్యుమెంటరీ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ వారాంతంలో రెండు భాగాల దూరద ర్శన్ డాక్యుమెంటరీ ద్వారా తన నిర్మా ణ దృష్టినిఆవిష్కరించబోతున్నారు. రామజన్మభూమి ప్రాజెక్ట్ సహా దేశ సాంస్కృతిక ఐక్యత, విజయస్ఫూర్తిని పునరుజ్జీవింపజేయడం కోసం గత కొన్ని సంవత్సరాలుగా సాధించిన భారీ పురోగతిని డాక్యుమెంటరీ ప్రదర్శి స్తుంది. రెండు-భాగాల 30 నిమిషాల ప్రతి డాక్యుమెంటరీలో మొదటిది, ధరోహర్ భారత్ కి పునృతాన్ కి కహానీ శుక్రవారం సాయంత్రం 8 గంటలకు దూరదర్శన్ నేషనల్‌లో ప్రసారమవుతుంది. ఈ డాక్యుమెంటరీ 'ఇండియాస్ హెరిటేజ్: ది స్టోరీ ఆఫ్ ఇట్స్ రిసర్జన్'తో వ్యవహరిస్తుంది. డాక్యుమెంటరీ కోసం ప్రధాన మంత్రి నుంచి కోట్‌ను సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ గురువారం మీడియా తో పంచుకుంది. మంత్రిత్వ శాఖ ఇలా చెప్పింది: 'జలియన్‌వాలా బాగ్ వంటి దేశభక్తి ప్రదేశాలకు భద్రత, పవిత్రతను నిర్ధారించడం, మన నాగరికతా కేంద్రాలైన రామజన్మభూమి, కాశీ విశ్వనాథ్ ధామ్, సోమనాథ్ ధామ్, కేదార్‌నాథ్ ధామ్‌ల అద్భుతమైన ఉత్సాహాన్ని పున రుజ్జీవింపజేస్తూ, కర్తార్‌పూర్ సాహిబ్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలకు సంబంధించి, సెల్యులార్ జైలు వంటి స్ఫూర్తిదాయక ప్రదేశాల్లో మన స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను జరుపుకుంటాము. ఇండియా గేట్ వద్ద ఉన్న నేతాజీ విగ్రహం ద్వారా నేతాజీ బోస్ సహకారాన్ని సెంటర్-స్టేజింగ్ చేయడం , వార్ మెమోరియల్ ద్వారా మన దేశభక్తుల పురాణ సహకారాన్ని గౌరవించడం డాక్యుమెంటరీలో ప్రదర్శించనున్న కొన్ని ఇతివృత్తాలు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## ప్రపంచం



లీకైన పత్రాలు అంతగా ముఖ్యమైనవేమీ కావు. వాటిలో సమకాలీన సమాచారం లేదు. అయితే రహస్యంగా ఉండాల్సిన పత్రాలు లీకవడం మాత్రం మాకు ఆందోళన కలిగిస్తోంది. ఈ వ్యవహారంపై మా దేశంలో పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగుతుంది.- బైడెన్, అమెరికా ప్రెసిడెంట్

# మోసం కేసులో ట్రంప్ వాంగ్మూలం

### ఏడుగంటల పాటు ప్రశ్నల వర్షం

న్యూయార్క్ - యునైటెడ్ స్టేట్స్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్ దావాలో ముగ్గురు పిల్లలను మోసం చేశారని ఆరోపించిన ప్రశ్నలకు ట్రంప్ సమాధానమిచ్చారని ఆయన న్యాయవాది తెలిపారు. వయోజన నటి స్టార్మీ డేనియల్స్‌కు హుష్ చెల్లింపులకు సంబంధించి సంబంధం లేని క్రిమినల్ కేసులో మాజీ అధ్యక్షుడు చరిత్రాత్మక నేరారోపణ చేసిన వారం తర్వాత గురువారం ట్రంప్ నిక్షేపణ జరిగింది.



ట్రంప్ ఆర్గనైజేషన్‌లో న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్ మాజీ అధ్యక్షుడు, డోనాల్డ్ ట్రంప్ జూనియర్, ఎరిక్ ట్రంప్, ఇవాంకా ట్రంప్ సభ్యులు. అద్భుతమైన మోసంలో భాగంగా పన్ను అధికారులు, రుణదాతలు, బీమా సంస్థలకు సంవత్సరాలుగా అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. ప్రైవేట్‌గా నిర్వహించిన డిపాజిట్ కోసం ఉదయం 10:00 గంటలకు, ముందు జేమ్స్ కార్యాలయానికి చేరుకున్న ట్రంప్, సాయంత్రం 6:30 గంటల తర్వాత (10) తన న్యూయార్క్ నివాసస్థ, ట్రంప్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యాలయమైన ట్రంప్ టవర్‌కు తిరిగి వచ్చారు. ట్రంప్ గతంలో ఆగస్టులో జేమ్స్ కార్యాలయానికి హాజరయ్యారు, ఆ సమయంలో ఇయన చాలా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి నిరాకరించారు. అనేక సార్లు మౌనం వహించారు. ట్రంప్ వ్యాపారాల తరపు న్యాయవాది క్రిస్టోఫర్ కిస్ మాట్లాడుతూ, మాజీ అధ్యక్షుడు తన అసాధారణ వ్యాపార విజయం గురించి ప్రశ్నలకు సమాధానమిచ్చేందుకు దాదాపు ఏడు గంటలు గడిపారని, వాస్తవాలు బయటికి వచ్చిన తర్వాత ఏదైనా మోసం జరిగిందనే భావనను ప్రతి ఒక్కరూ అపహాస్యం చేస్తారని అన్నారు. తన వాంగ్మూలానికి ముందు, సివిల్, క్రిమినల్ దర్యాప్తులను ఎదుర్కొంటున్న ట్రంప్, ఈ వ్యాజ్యాన్ని మరొక అన్యాయమైన, హాస్యాస్పదమైన హింసగా అభివర్ణించారు. "ఈ సివిల్ కేసు కూడా తనపై మోపబడిన ఇతర ఎన్నికల జోక్యం కేసుల మాదిరిగానే హాస్యాస్పదంగా ఉందని, అని ట్రంప్ తన సోషల్ మీడియా సైట్ ట్రూత్ సోషల్‌లో రాశారు. ట్రంప్ కుటుంబం తమ సొంత సుసంపన్నత కోసం ట్రంప్ ఆర్గనైజేషన్ ఆస్తుల విలువను మామూలుగా తప్పుగా పేర్కొన్నారని జేమ్స్ వ్యాజ్యం ఆరోపించింది. 2016లో అధ్యక్షుడుగా విజయవంతమైన సమయంలో చేసిన డబ్బు చెల్లింపులకు సంబంధించిన 34 నేరారోపణలకు ట్రంప్ గత వారం నిర్దోషిగా అంగీకరించారు. 2020 ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు ట్రంప్ చేసిన ప్రయత్నం, రహస్య పత్రాలను తప్పుగా నిర్వహించడం మరియు జనవరి 6న %ఖు% రాజధానిలో జరిగిన అల్లర్లలో అతని ప్రమేయంపై కూడా విచారణ జరుగుతోంది. ట్రంప్‌పై పరువు నష్టం, లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన మాజీ పత్రిక కాలమిస్ట్ ఇ జీన్ కారోల్ దాఖలు చేసిన సివిల్ వ్యాజ్యాన్ని కూడా అతను ఎదుర్కొంటున్నారు.

## 'భారత్ పలు ప్రతిపాదనలకు జి-20 దేశాలు గ్రీన్ సిగ్నల్'



వాషింగ్టన్ - భారత్ చేసిన అనేక ప్రతిపాదనలకు జి -20 కూటమి ఎంతో మద్దతిచ్చిందని, చురుగ్గా నిర్ణయాలకు అవకాశం కలిగిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇక్కడ ప్రభావవంతమైన గ్రూపులోని తన సహచరులతో వరుస సమావేశాల తర్వాత చెప్పారు. భారతదేశం గత ఏడాది డిసెంబర్‌లో జి- 20 అధ్యక్ష పదవిని చేపట్టింది వచ్చే సెప్టెంబర్ ప్రారంభంలో న్యూఢిల్లీలో లీడర్స్ సమ్మిట్‌ను నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. జి-20 అనేది ప్రపంచంలోని 20 ప్రధాన అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల ముఖ్యవేదిక. గురువారం వాషింగ్టన్‌లో అంతర్జాతీయ ద్రవ్య నిధి మరియు ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశాల సందర్భంగా సీతారామన్ జి- 20 దేశాలకు చెందిన తన సహచరులను కలిశారు.

## దివ్యాంగ కార్యకర్తకు ఎన్ఆర్ఐ టిడిపి (ఖతర్) ఆర్థిక సహాయం



తెనాలి వాస్తవ్యుడు గాదె శశి భూషణరావు అనే దివ్యాంగుడికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో కృత్రిమ కాలు కొరకు అప్పటి మంత్రి నక్కా ఆనంద్ బాబు కృషితో అప్పటి ముఖ్య మంత్రి తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రూ.5 లక్షలు మంజూరు చేయగా ఐదు సంవత్సరాల క్రితం కృత్రిమ కాలు పెట్టించుకున్నారు. అప్పటి నుంచి అతను సక్రమంగా నడుస్తూ తన పని తాను చేసుకుంటున్నారు. అయితే గత కొన్ని రోజుల క్రితం ఈ కృత్రిమ కాలు రిపేరు రావడం వల్ల తన సొంత పని కూడా చేసుకోలేక ఇబ్బంది పడుతున్నాడు. దీని రిపేరుకు 40 వేల ఖర్చు అవుతుంది. దీన్ని రిపేర్ కొరకై ఎన్ఆర్ఐ టిడిపి వారు ఖతర్ లోని ఎన్ఆర్ఐ టిడిపి అధ్యక్షులు గొట్టిపాటి రమణ అక్కడి సభ్యులైన దాసరి రమేష్ ఇచ్చిన సమాచారంతో దానికి అయ్యే ఖర్చు మొత్తం భరిస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఈ మొత్తాన్ని ఈరోజు జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయం మంగళగిరిలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, మీడియా ఇంచార్జి దారపనేని నరేంద్ర, ఎన్నారై టిడిపి కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్ ద్వారా గాదె శశి భూషణరావు అందించారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే ఆర్థిక సహాయం అందించిన ఖతర్ సభ్యులను అభినందించారు.

## ఉత్తర కొరియా కొత్తరకం క్షిపణి ప్రయోగం విజయవంతం



సియోల్ - ఘన చోదకాలతో నడిచే కొత్త ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని శుక్రవారం విజయవంతంగా పరీక్షించినట్లు ఉత్తర కొరియా తెలిపింది. ఈ పరిణామం ధ్రువీకరణ అయితే యునైటెడ్ స్టేట్స్‌ను లక్ష్యంగా చేసుకుని కష్టతరమైన ఆయుధాన్ని అందించగలమని ఉత్తర కొరియా ప్రకటించింది. ఉత్తర కొరియా అధికారిక కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ ప్యోంగ్యాంగ్ సమీపంలో నుంచి సుదూర క్షిపణిని ప్రయోగించిన తరువాత ఈ సమాచారాన్ని ఉత్తరకొరియా విడుదల చేసింది, ఇది 2022 ప్రారంభం నుంచి సముద్రంలోకి 100 కంటే ఎక్కువ క్షిపణులు ప్రయోగించడం ద్వారా తనకున్న ఆయుధ సంపత్తిని ప్రదర్శించినట్లయింది.

## ఉత్తర కొరియా ఉద్రిక్తతలకు అమెరికానే కారణం: చైనా

బీజింగ్ - ప్యోంగ్యాంగ్ బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిన తర్వాత, కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలకు అమెరికా సైనిక కసరత్తుల 'ప్రతికూల ప్రభావమని చైనా నిందించింది. ఇది జపాన్‌కు కూడా హెచ్చరికగా బీజింగ్ పేర్కొంది. దక్షిణ కొరియా సైన్యం గురువారం ఉదయం ప్యోంగ్యాంగ్ ప్రాంతం నుంచి "మధ్యస్థ శ్రేణి లేదా అంతకంటే ఎక్కువ" బాలిస్టిక్ క్షిపణిని గుర్తించిందని, ఇది అధునాతన ఘన ఇంధనాన్ని ఉపయోగించిన కొత్త రకమని పేర్కొంది.

## తైవాన్‌లో ఉద్రిక్తతలకు దారి తీసిన చైనా విన్యాసం

తైచుంగ్ - తైచుంగ్‌లో చైనీస్ దాడిని అనుకరిస్తూ సివిల్ డ్రిల్ సమయంలో మాక్ కూలిపోయిన న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌ను పరిరక్షించుకునేందుకు తైవాన్ చర్యలు చేపట్టింది. తైచుంగ్ ప్రభుత్వం నిర్వహించిన డ్రిల్‌లో 1,000 మందికి పైగా పాల్గొన్నారు. తైవాన్‌లో విపత్తు-సన్నద్ధత కసరత్తుల సమయంలో గురువారం క్షిపణి దాడుల నుంచి కాపాడుకునే చర్యల దగ్గర నుంచి రసాయన ఆయుధాల పేలుడు, మెట్రో స్టేషన్ దాడి వరకు నిర్వహించిన పరిరక్షణ చర్యలకు తైవాన్ ప్రజల్లో మంచి స్పందన లభించింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ముురుగునీటి వసతి ఉన్న అన్ని రకాల నేలల్లో పాలకూర సాగు చేయవచ్చు. ఇసుక నేలలు, ఒండ్రు నేలలూ అనుకూలంగా ఉంటాయి. ఆమ్ల నేలలో పెరుగుదల తక్కువగా ఉంటుంది.



# రాగి పంట సాగులో మెళకువలు, తెగుళ్ల నివారణ



తెలుగు రాష్ట్రాల్లో రాగుల పంటను రైతులు అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. నీటి సదుపాయం తక్కువగా ఉన్న ప్రాంతంలో ఇది చాలా భాగా అనుకూలమైన పంట. చిరు ధాన్యాలలో రాగి ఎంతో ప్రాముఖ్యత ఉన్న పంట. ఉపయోగకరమైన పోషకవిలువలు కలిగిన ఈ పంటను పండించేందుకు రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. ఖరీఫ్ లో వర్షాధారంగా ,యాసంగిలో ఆరుతడి పంటగా రాగిని సాగుచేసుకోవచ్చును. నీటి లభ్యత తగ్గినప్పుడు మరియు కొద్ది పాటి చౌడు సమస్య ఉన్న పరిస్థితులలో రాగి పంట సాగు ద్వారా మంచి దిగుబడులు పొందవచ్చును. అయితే రైతులు రాగి పంటను ఆశించే తెగుళ్ళ విషయంలో కొద్ది పాటి జాగ్రత్తలు పాటించటం ద్వారా పంటను కాపాడుకోవచ్చు. పేనుబంక: పంట బెట్టకు గురైనపుడు చాలా ఉధృతంగా ఆశిస్తుంది. చిన్న మరియు పెద్ద పురుగులు ఆకు పచ్చ, నీలిరంగు కలిపిన వర్ణంలో ఉంటాయి. ఇవి ఆకులు మరియు కంకులు నుండి రసం పీలుస్తాయి. ఆశించిన మొక్కలలో పెరుగుదల తగ్గి మాడిపోయినట్లు కనిస్తాయి. పైరు చిన్న దశలో అసిస్తే కంకులు రాకపోవడం మరియు గింజలు రాకపోవడం వంటివి జరుగుతాయి. దీని నివారణకు డైమిథోయేట్ 2 మి. లీ లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి. లీ లీటరు నీటిని కలిపి పిచికారి చేయాలి. తద్వారా దీనిని నివారించుకుని పంటను కాపాడుకోవచ్చు. అగ్గి తెగులు: ఈ తెగులు నారు మడిలో సోకినప్పుడు లేత మొక్కలు మాడిపోతాయి. ఎదిగిన మొక్కల ఆకుల పై దారపు కండె ఆకారంలో మచ్చలు చుట్టూ ఎరుపు గోధుమ రంగు అంచులు ఉండి మధ్యలో బూడిద రంగు కల్గి ఉండును. కనుపుల మీద కూడా ఈ వ్యాధి నలుపు రంగు మచ్చల రూపంలో కనిపిస్తుంది. మెడ విరుపుగా ఆశించినప్పుడు కణుపు దగ్గర మొక్క విరిగిపోతుంది. వెన్నుపై ఆశించినప్పుడు ధాన్యపు గింజలు తాలు గింజలుగా మారుతాయి. అధిక నత్రజని వాడటం వల్ల సైతం తెగులు ఎక్కువగా కనిపిస్తుంది. దీని నివారణకు తెగులును తట్టుకొనే రకాలను సాగుకు ఎంపిచేసుకోవాలి. 3 గ్రాముల థైరామ్ లేక కాప్టాన్ ను కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. మొక్కల పై మచ్చలు కనిపించిన వెంటనే కార్బమండిజిమ్ మందును లీటరు నీటికి 1 గ్రాము చొప్పున కలిపి పైరు పై పిచికారి చేయాలి.



తెలుసుకుందాం..

## సస్యరక్షణతో పసుపులో తెగుళ్లను నివారించవచ్చు

సస్యరక్షణ చర్యల్లో భాగంగా రైతులు సకాలంలో చర్యలు తీసుకుంటే దుంపకుళ్లు, మర్రాకు తెగుళ్లను నివారించవచ్చు. లీటర్ నీటికి ఒక గ్రాము మెటలాక్సిల్ ప్లస్ మాంకోజెట్ లేదా 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్‌ను కలిపి తెగులు సోకిన మొక్కలు, వాటి చుట్టూ ఉన్న మొక్కల మొదళ్లు తడిచేలా పిచికారీ చేయాలి. తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటే ఎకరానికి 10 కిలోల ఫారెట్ 10 గుళికలు, ఒక కిలో సైమాక్సోనిల్ ప్లస్ మాంకోజెట్ పొడి, తగినంత యూరియా కలిపి పంట మొత్తం చల్లాలి. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనల పాటిస్తూ అవసరమైన మందులను వినియోగించాలని వ్యవసాయ నిపుణులు తెలుపుతున్నారు.

తెలుసుకుందాం..

## ఉల్లి నారు నాటే పద్ధతి, పెంపకం.. విత్తే విధానమిదే..

ఉల్లినారు నాటేందుకు ముందుగా రెండు, మూడు సార్లు దుక్కి దున్ని పొలాన్ని చదును చేయాలి. 30 సెంటీమీటర్ల ఎడంలో బోదెలు చేసి రెండు వైపులా నారు నాటుకోవాలి. నారుమడిలో విత్తనాన్ని పలుచగా వరుసలలో పోయాలి. నారుకుళ్లు తెగులు సోకకుండా పది రోజులకోసారి లీటర్ నీటికి కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా మెటలాక్సిల్ లేదా మాంకోజెబ్ 3 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలి. నారు పెరుగుదల దశలో రసం పీల్చే పురుగు ఆశించకుండా కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు నారుమడిలో చల్లి నీరు పెట్టాలి. నేలలు ఉల్లి సాగుకు నీరు నిల్వని సారవంతమైన మెరక నేలలు అనుకూలం. ఉప్పు, చౌడు, క్షారత్వం, నీరు నిల్వ ఉండే నేలలు పనికిరావు.

# వెల్లుల్లి సాగులో మేలైన రకాలు



వెల్లుల్లి వంటలో విస్తృతంగా ఉపయోగిస్తారు. ఆయుర్వేదపరంగా దీనికి అధిక ప్రాధాన్యత ఉంది. పచ్చి వెల్లుల్లి దగ్గు మరియు జలుబు ఇన్ఫెక్షన్లను దూరం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఔషధంగా కూడా ఉపయోగిస్తున్న నేపథ్యంలో మార్కెట్లో దీనికి మంచి డిమాండ్ ఉంది. ఈనేపథ్యంలో చాలా మంది రైతులు వెల్లుల్లి సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. వెల్లుల్లి పంట సారవంతమైన, బాగా ఎండిపోయిన నేలల్లో బాగా పెరుగుతుంది. నేల యొక్క pH 6-7పంటకు అనుకూలంగా ఉంటుంది. ఉప్పు నేలలు వెల్లుల్లి సాగుకు అనుకూలం కాదు. వెల్లుల్లి పంటకు చల్లని, తేమ కాలం, పొడి కాలం అవసరం. ముఖ్యంగా మన దేశంలో రెండు వెల్లుల్లి రకాలను అధికంగా పండిస్తారు. షార్ట్ డే రకాలను ఎక్కువగా పండిస్తారు. సాధారణంగా చల్లని వాతావరణకాలంలో ఎక్కువ దిగుబడిని ఇస్తుంది. చల్లని ఉష్ణోగ్రతలో ఏపుగా పెరిగటానికి అవకాశం ఉంటుంది. రకాన్ని బట్టి 20C లేదా అంతకంటే తక్కువ ఉష్ణోగ్రతలో గడ్డలు త్వరగా ఏర్పడతాయి.

వెల్లుల్లి సాగులో మేలైన రకాల విషయానికి వస్తే అగ్రిఫౌండ్ వైట్ (జీ 42) ఇది గడ్డలు గట్టిగ, తెలుపు రంగులో ఉంటాయి. రెబ్బల యొక్క వ్యాసం 3.5-4.5cm మరియు రెబ్బల సంఖ్య 20-25 ఉంటుంది. రబీ సీజన్‌లో పర్పుల్ బ్లాచ్ లేదా స్టెంఫిలియం బ్లైట్ సమస్య ఎక్కువగా లేని ప్రాంతాల్లో సాగుకు ఇది అనుకూలం. యమునా సఫేడ్ (జీ1) రెబ్బలు గట్టిగ, తెలుపు రంగులోఉంటాయి. రెబ్బల యొక్క వ్యాసం 4.0-4.5 సెం.మీ. ఇది త్రిప్స్, పర్పుల్ బ్లాచ్ మరియు స్టెంఫిలియం బ్లైట్ వంటి కీటక తెగుళ్లు మరియు వ్యాధులను తట్టుకుంటుంది. వెల్లుల్లి కోతలకు సంబంధించి పైభాగం పసుపు లేదా గోధుమ రంగులోకి మారినప్పుడు, ఎండిపోయి వంగిపోయే సంకేతాలు కనిపించినప్పుడు పంట కోతకు సిద్ధంగా ఉన్నట్లు భావించాలి. నాటిన 4-5 నెలల తర్వాత గడ్డలు పరిపక్వం చెందుతాయి. వెల్లుల్లి ఒక సీజన్‌లో మాత్రమే ఉత్పత్తి అవుతుంది. శీతాకాలం రబీ పంటగా దీనిని సాగుచేయటం మంచిది. పంట కోత మార్చి,ఏప్రిల్ లో చేస్తారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



మహేష్‌బాబుతో రాజమౌళి తీయబోయే సినిమా కోసం రామ బంటు. హనుమంతుడిని స్ఫూర్తిగా తీసుకున్నారని చెబుతున్నారు. హనుమంతుడి గుణగణాలు, ధైర్యసాహసాల్ని మహేష్‌బాబు పాత్రకు అన్వయిస్తూ హాలీవుడ్ స్థాయి అడ్వెంచర్ కథను సిద్ధం చేస్తున్నారని సమాచారం.



2

వకీల్‌సాబ్ 2 స్క్రిప్ట్ వర్క్ కొనసాగుతుందని సర్‌ప్రైజ్ వార్త అందించాడు డైరెక్టర్ వేణుశ్రీరామ్. త్వరలోనే సినిమా ఉంటోందని సర్‌ప్రైజ్ వార్త చెప్పాడు.



## డేటింగ్‌పై పూజాహెగ్డే క్లారిటీ

బాలీవుడ్ బడా హీరో సల్మాన్‌ఖాన్‌తో నటి పూజాహెగ్డే ప్రేమలో ఉందంటూ ఎన్నో రోజుల నుంచి వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఆ వార్తలపై ఆమె తాజాగా స్పందించారు. ప్రస్తుతం తన దృష్టంతా కెరీర్‌పైనే ఉందని చెప్పారు. "నా గురించి తరచూ ఎన్నో వార్తలు వస్తుంటాయి. వాటన్నింటినీ నేను చదువుతూనే ఉంటాను. వాటిని పెద్దగా పట్టించుకోను. ప్రస్తుతానికి నేను సింగిల్‌నే. నాకు సింగిల్‌గా ఉండటమే చాలా ఇష్టం. అలాగే, నా ఫోకస్ మొత్తం సినిమాలపైనే ఉంది. వేర్వేరు భాషల్లో మరెన్నో చిత్రాల్లో నటించాలని ఉంది. అదే నా లక్ష్యం. ఇలాంటి వదంతులపై స్పందించే సమయం కూడా నాకు లేదు. ఎవరు ఏమనుకున్నా పట్టించుకోను" అని ఆమె స్పష్టం చేశారు. పూజాహెగ్డే బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు ప్రయత్నిస్తున్నారు.



## ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటిన రాజమౌళి

### 'టైమ్' 100 మంది ప్రభావశీలుర జాబితాలో చోటు

బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ తెలుగు సినీ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి సత్తా చాటారు. 2023కుగానూ ప్రఖ్యాత టైమ్ మేగజీన్ విడుదల చేసిన 100 మంది ప్రపంచవ్యాప్త ప్రభావశీలుర జాబితాలో ఆయన చోటు దక్కించుకున్నారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్, రచయిత సల్మాన్ రష్దీ, బుల్లితెర ప్రయోక్త, న్యాయనిర్ణేత పద్మాలక్ష్మి, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, బ్రిటన్ రాజు ఛార్లెస్, స్పేస్‌ఎక్స్ వ్యవస్థాపకులు ఎలాన్ మస్క్, ప్రఖ్యాత గాయని బియాన్స్ తదితరులు కూడా ఈ జాబితాలో నిలిచారు. 'ఆర్‌ఆర్‌ఆర్'లో నటించిన ప్రముఖ నటి ఆలియా భట్ రాజమౌళి గురించి టైమ్ మేగజీన్‌లో ప్రొఫైల్ రాశారు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## మోకాలి గాయంతో బాధపడుతున్న ఎంఎస్ ధోనీ

చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ మోకాలి గాయంతో బాధపడుతున్నట్టు జట్టు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ తెలిపాడు. బుధవారం నాటి మ్యాచ్‌లో ధోనీ గతంలోలాగా చురుకుగా కదలలేక పోవడానికి అతడి గాయమే కారణమని మ్యాచ్ అనంతరం ఫ్లెమింగ్ వివరించాడు. జట్టును గాయాల బెడద బాధిస్తున్నదని, సౌతాఫ్రికా బౌలర్ సిసండ మగల కూడా గాయంతో బాధపడుతున్నాడని. అతడు రెండు వారాలపాటు అందుబాటులో ఉండడని ఫ్లెమింగ్ తెలిపాడు. ధోనీ తన గాయం నుంచి త్వరగా కోలుకుని జట్టును నడిపిస్తాడన్న ఆశాభావం వ్యక్తం చేశాడు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

| | |
|---|---|
| బెంగళూరు xఢిల్లీ | లఖ్‌నవూ xపంజాబ్ |
| బెంగళూరు- మ.3.30 | లఖ్‌నవూ- రా.7.30 |

# ఐపీఎల్‌లో లాస్ట్ బాల్ థ్రిల్లర్స్ చివరి బంతి వరకూ ఉత్కంఠ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2023 సీజన్‌లో హైఓల్టేజ్ మ్యాచ్‌ల పరంపర కంటిన్యూ అవుతోంది. చివరి బంతి వరకూ ఎవరు గెలుస్తారు? ఎవరు ఓడతారనేది తెలియట్లేని పరిస్థితి నెలకొంది. ఈ వారంలో ఇప్పటివరకూ జరిగినవన్నీ అలాంటి మ్యాచ్‌లే. చెన్నై సూపర్ కింగ్స్- రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్- సన్‌రైజర్స్ హైదరాబాద్ పోరును మినహాయిస్తే- మిగిలినవన్నీ కూడా లాస్ట్ బాల్‌కు విన్నింగ్ షాట్స్ ఆడినవే. ఐపీఎల్ స్పెషాలిటీని చాటిన మ్యాచ్‌లే. కోల్‌కత నైట్ రైడర్స్-గుజరాత్ టైటాన్స్ మధ్య ఈ నెల 9వ తేదీన జరిగిన మ్యాచ్.. ఎంత ఉత్కంఠతకు గురిచేసిందో ప్రత్యేకించి చెప్పుకోనక్కర్లేదు. ఓడిపోయే మ్యాచ్‌ను ఒంటిచేత్తో గెలిపించాడు కేకేఆర్ బ్యాటర్ రింకూ సింగ్. ఈ మ్యాచ్‌తో ఓవర్ నైట్ స్టార్ అయ్యాడు. చివరి ఆరు బంతులకు 29 పరుగులు చేయాల్సిన దశలో ఉన్న జట్టును విజయ తీరాలకు చేర్చడం అంటే మాటలు కాదు. యష్ దయాళ్ వేసిన ఆ ఓవర్ చివరి అయిదు బంతులకు అయిదు సిక్సర్లు కొట్టాడు రింకూ. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో కూడా ఇలాంటి హైటెన్షనే కనిపించింది. చివరి ఓవర్‌కు అయిదు పరుగులు చేయాల్సిన ఉన్నప్పటికీ- చివరి బంతి వరకూ ఈ రెండు జట్ల మధ్య విజయం దోబూచులాడింది. హర్షల్ పటేల్ సంధించిన ఆ ఓవర్‌లో రెండు వికెట్లు పడటంతో మ్యాచ్ మొత్తం ఆర్సీబీ వైపు తిరిగినా.. చివరి బంతి లెగ్‌బైగా వెల్లడం, దాన్ని అవేష్ ఖాన్ రన్ తీయడంతో మ్యాచ్ లక్నో వైపు మొగ్గింది. ఢిల్లీ కేపిటల్స్-ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్ కూడా చివరి బంతి వరకూ వెళ్లింది. చివరి ఓవర్‌లో అయిదు పరుగులు చేయాల్సిన దశలో.. క్రీజ్‌లో ఉన్న టిమ్ డేవిడ్.. విన్నింగ్ షాట్ ఆడాడు. నోర్జె వేసిన ఆ ఓవర్‌లో 2, 3 బంతులు డాట్స్‌గా పడ్డాయి. దీనితో ఢిల్లీ కేపిటల్స్ గెలుస్తుందనే భావించారంతా. చివరి బంతికి రెండు పరుగులను సాధించాడు టిమ్ డేవిడ్. చివరి పరుగును పూర్తి చేయడానికి డేవిడ్ కొట్టిన డైవ్‌ను ఇప్పట్లో ఎవరూ మర్చిపోలేరు. పంజాబ్ కింగ్స్‌పై గుజరాత్ టైటాన్స్ సాధించిన విజయం కూడా ఇలాంటిదే. చివరి ఓవర్‌లో ఏడు పరుగులు చేయాల్సి ఉండగా.. పంజాబ్ కింగ్స్ బౌలర్ సామ్ కుర్రన్ అద్భుతంగా బౌల్ చేశాడు. ఆ ఓవర్ రెండో బంతికి శుభ్‌మన్ గిల్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. మ్యాచ్ ఒక్కసారిగా పంజాబ్ కింగ్స్ వైపు మొగ్గింది. ఆ దశలో క్రీజ్‌లోకి వచ్చిన రాహుల్ తెవాతియా.. ఆ ఓవర్ అయిదో బంతిని బౌండరీకి తరలించి జట్టుకు గెలిపించాడు. ఇలాంటి ఫైనల్ బాల్ థ్రిల్లర్స్ ముందు మరిన్ని ఎంటర్‌టైన్ చేయడం ఖాయం.

# అంబేద్కర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ పాలన

## టిటిడిపి అధ్యక్షుడు కాసాని



అంబేద్కర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కల్పించిన రాజకీయ రిజర్వేషన్ల కారణంగా నాలాంటి సామాన్యులు సైతం పదవులు అనుభవించే అవకాశం వచ్చిందని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ భవన్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు.అనంతరం జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ చిన్ననాటి నుంచే కులవివక్షను ఎదుర్కొన్నారని అన్నారు. ఆ రోజుల్లో దళితులను గుడికి, బావికి రానిచ్చేవారు కాదని.. రెండు గ్లాసుల పద్ధతిని అమలు చేస్తూ దళితులను తీవ్రంగా అవమానించేవారన్నారు. దళితులకు జరుగుతున్న ఈ అవమానాలకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడాడని చెప్పారు. పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగి భిన్న సంస్కృతులు, అనేక మతాలు, భాషలకు నిలయమైన ఈ దేశాన్ని ఏకంగా ఉంచింది మన రాజ్యాంగమే. అటువంటి గొప్ప రాజ్యాంగాన్ని రచించిన ఖ్యాతి అంబేద్కర్ గారికి దక్కుతుందన్నారు. రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలంపల్లి అశోక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ అధికారప్రతినిధి తిరునగరి జ్యోత్స్న, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, రాష్ట్ర పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర పార్టీ బిసి సెల్ అధ్యక్షులు శ్రీపతి సతీష్, టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు బోస్, రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, జాటోతు ఇందిర, షకీలా రెడ్డి, వేజెండ్ల కిశోర్ బాబు, సూర్యదేవర లత, లీలాపద్మావతి, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా ఘనంగా అంబేద్కర్ జయంతి



ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో
మున్సిపల్ అధ్యక్షులు జక్క రాంరెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు జిలమోని రవి,మంకు ఇందిరా,నియోజకవర్గ ఇన్చార్జి చింతకింది చక్రపాణి,రాములు, బుసాని ప్రభాకర్,జక్క కర్ణాకర్ రెడ్డి, యరా మహేందర్, బొమ్మ కంటి అశోక్, వీరాచారి, శేఖర్ రావు,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి నియోజకవర్గంలో..
భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎల్లారెడ్డి నియోజకవర్గ తెలుగుదేశం కోఆర్డినేటర్ ముడేగాం మహేష్ తాడువాయి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ కోఆర్డినేటర్ మూడేగామ మహేష్, తాడ్వాయి పట్టణ అధ్యక్షుడు తనాయ గంగా సాగర్, దమనగారి రాములు, బీర్ల దత్తయ్య, గొల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



కోదాడ నియోజకవర్గంలో..
స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి కోదాడ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో చిలుకూరు వైస్ ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీమన్నారాయణ, టిడిపి నాయకులు వేమూరి సురేష్, టిడిపి కోదాడ పట్టణ ఉపాధ్యక్షులు గొని శ్రీనివాస్ గౌడ్ ,గద్దె మురళి, టేకుమట్ల దుర్గారావు ఓర్స్ దుర్గారావు వుల్లేందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బి ఆర్ అంబేద్కర్ 132 జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంనకు జాతీయ పార్టీ క్రమశిక్షణ సభ్యులు, పార్లమెంట్ పరిశీలకులు, నియోజకవర్గం ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు విచ్చేసి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం న కు రాష్ట్ర మైనారిటీ నాయకులు నసీరోద్దిన్ బాబా మండల పార్టీ కన్వీనర్ చిలకల వెంకన్న రాష్ట్ర దళిత నాయకులు నూకపంగు కాశయ్య రాష్ట్ర టిఎన్‌టియుసి నాయకులు ఉప్పలపాటి గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్ నగర్ లో..
సామాజిక సమానత్వ స్ఫూర్తి భారత రాజ్యాంగ నిర్మాత కీర్తి శేషులు డాక్టర్.బి.అర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ తెలుగు దేశం పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిశీలకులు మెట్టు కాడి శ్రీనివాసులు ఆధ్వర్యం లో పార్టీ నేతలు ఘన నివాళి అర్పించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత రూపశిల్పి డాక్టర్ బి.అర్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు బలహీనవర్గాల అణగారిన వర్గాల అభ్యున్నతికి ఒక వజ్రాయుధం లాంటి భారత రాజ్యాంగాన్ని నిర్మించి ఆ మహనీయుని సేవలను కొనియాడుతూ ఘన నివాళులు అర్పించిన మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజక వర్గ పరిశీలకులు మెట్టుకాడి శ్రీనివాస్ చంద్రశేఖర్ రెడ్డి బాలప్పా ఖాసిం మురళి చెన్నయ్య కేశవులు మురళి శ్రీహరి లక్ష్మయ్య కునాల్ దత్తు బాలాజీ షబీర్ బాబా ఖాజాబాయి కునాల్ రాములు తదితరులు.



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో..
ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పర్శల మల్లేశం యాదవ్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేశారు. ప్రధాన కార్యదర్శి ఆకుల మహేందర్ గౌడ్ మల్లారపు రవి బరిగల కృష్ణ నాయకులు భగవంతం గారు కలిసి పూలమాల సమర్పించడం జరిగింది.



బెల్లంపల్లి నియోజకవర్గంలో..
స్థానిక కూరగాయల మార్కెట్ కాంటాక్ట్ చౌరస్తా వద్ద ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి విగ్రహం వద్ద 132వ జయంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ఘనంగా నివాళులు అర్పించింది ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గద్దల నారాయణ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు టీ మణిరామ్ సింగ్ గారు అన్నారు.



నియోజక వర్గ టీడీపీ ఇంచార్జీ మహంకాళి రాజన్న ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బత్తుల కొండయ్య , జిల్లా నాయకుడు భార్గవ్ రామ్, అక్కినపెలీ కాధినాతం .కోయ బాలకృష్ణ, కొండ శ్రీధర్.మగ్గిడి గంగాధర్, నక్క లక్ష్మణ్, సోమా నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతలకు సన్మానం



కరీంనగర్ జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ శంఖారావ సభ సక్సెస్ కోసం కష్టపడి పనిచేసిన పలువురు నాయకులను శుక్రవారం పార్టీ కార్యాలయంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అబ్జర్వర్ వంచ శ్రీనివాస్ రెడ్డి శాలువాలతో సన్మానించారు.సన్మానం పొందిన వారిలో ఎర్రవెల్లి రవీందర్.సందబోయిన రాజేశం. ఎర్రవెల్లి వినీత్ ఉన్నారు.

## ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి



నకిరేకల్ నియోజకవర్గం కేతెపల్లి మండలంలో కాసనగోడ్ గ్రామములోని ఐకేపీ సెంటరును సందర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులులి ఐకెపి సెంటర్లను పేరుకు మాత్రమే ప్రారంబంచేసి కాంటలు పెట్టకుండా మంచి రోజులు లేవని కాలయాపన చేస్తున్నారని వారన్నారు రైతులు ఎండలకు చాలా ఇబ్బందిపడుతున్నారు ఆలస్యం చేయకుండా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఖమ్మం రూరల్‌లో ఇంటింటికి తెలుగుదేశం



ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం కాశీరాజు గూడెం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ మండల కోఆర్డినేటర్ సానబోయిన శ్రీనివాస్ గౌడ్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతూ మహిళలకు బొట్టు కార్యక్రమం చేపట్టడం జరిగింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం స్వర్గీయ ఎన్టీ రామారావు గారు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారి పరిపాలన శ్రీ రాముడు పరిపాలన గుర్తొచ్చేలాగా చేశారని ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో పలసం వెంకటేశ్వర్లు మహిళా నాయకురాలు తాడిశెట్టి స్వాతి రంగశెట్టి మంగమ్మ సొలం లావణ్య తో పాటుగా పెద్ద ఎత్తున గ్రామ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి



బేగంబజార్ లో..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భానుప్రసాద్. కొడాలి రవికుమార్ , సదా మహేష్ , మహేష్ గౌడ్ , సంగయ్య , జకీర్ తదితరులు పాల్గొన్నారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా చూడి బజార్ గోషామహల్ డివిజన్ మరియు పటేల్ నగర్ జాంబగ్ డివిజన్‌లో నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా టిడిపి రాంనారాయణ యాదవ్. గోషామాయిల్ సమన్వయకర్త, అధ్యక్షుడు కేడి దినేష్, జాంబాద్ డివిజన్ అధ్యక్షుడు జగపతి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి జిల్లా కేంద్రంలో

డాక్టర్ బాబ సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఘనంగా నివాళులు అర్పించింది. చిన్న రాష్ట్రాల వల్ల పరిపాలన సౌలభ్యంగా ఉంటుందని ఆనాడే అంబేద్కర్ భావించి రాజ్యాంగంలో పొందుపరచడం వల్లనే తెలంగాణ ఏర్పాటు అయిందని తెలుగుదేశం పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంటు అధ్యక్షులు బి.రాములు గారు, వనపర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిమల్ల అశోక్ గారు, వనపర్తి మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఏర్పుల వెంకటయ్య యాదవ్ గారు అన్నారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి తెలుగుదేశం పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి ఏర్పుల లక్ష్మి . తెలుగు యువత రాష్ట్ర నాయకులు ఏర్పుల రవియాదవ్. ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు. టిడిపి గౌస్. ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నందిమల్ల రమేష్ తదితర నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో..

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు పార్టీ మండల అధ్యక్షుడు పర్నల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుల మహేందర్ గౌడ్.నాయకులు మల్లారపు రవి బరిగల కృష్ణ , భగవంతం తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ పార్లమెంట్ లోని కగజ్ నగర్ లో..

భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని ఆదిలాబాద్ పార్లమెంట్ లోని కగజ్ నగర్ లో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు గుళ్లపల్లి ఆనంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ గారి ఆశయాల సాధనకోసం అందరు కృషి చేయాలని ఆయన అడుగు జాడల్లో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి పరుచూరి సురేష్ కుమార్. చల్లూరి శంకర్. సిహెచ్. ప్రభాకర్. మాకబుల్ ఉసేన్. జాడి రాజేష్. సంజీవ్. సురేందర్. జె.సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో.....

రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని శుక్రవారం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో పార్టీ పార్లమెంట్ అబ్జర్వర్ వంచ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్. మానకొండూర్. సిరిసిల్ల నియోజకవర్గాల కో-ఆర్డినేటర్లు కళ్యాడపు ఆగయ్య. ఎడ్ల వెంకటయ్య. ఆవునూరి దయాకర్ రావు. పార్టీ నాయకులు దామెర సత్యం. రొడ్డ శ్రీధర్. నూజెట్టి. వాణి.ఎర్రవెల్లి రవీందర్.సాయిల్ల రాజమల్లయ్య. దాసరి రామకృష్ణారెడ్డి. రొడ్డ శ్రీనివాస్. గంగాధర కనుకయ్య. సందబోయిన రాజేశం. హయగ్రీవచారి. తాటికొండ శేఖర్. ఎర్రవెల్లి వినీత్.వెల్మల లక్ష్మణరావు. నూజెట్టి. కృష్ణారావు. మిట్టపల్లి శ్రీనివాస్. నరేందర్ దత్తు. మేకల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోర్టు చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి వంచ శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు.



హుజూర్‌నగర్ పట్టణంలో..

స్వేచ్ఛ కోసం , సమానత్వం కోసం , పౌరుల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేసిన నాయకుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ వెంకటేశ్వర గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమాజంలో వెలివేయబడిన వర్గాల కోసం , వారి హక్కుల కోసం ,వారి ఆర్థిక అభివృద్ధి కోసం అంబేద్కర్ ఎనలేని కృషి చేశాడని కొనియాడారు . ఆయన రచించిన రాజ్యాంగం మూలంగానే ఎస్సీ, ఎస్టీ , బీసీ , మైనార్టీ వర్గాలకు విద్యా ఉద్యోగం ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు . నేటి పాలకులు అంబేద్కర్ గారి ఆలోచన అనుగుణంగా పాలన కొనసాగించాలని సూచించారు. అభివృద్ధి అంటే ఎత్తైన భవనాలు, శిఖరాలు, అద్దాల , మేడలు కాదని , పౌరులు ఆర్థిక అభివృద్ధి చెందడమే నిజమైన అభివృద్ధి అని నాడు అంబేద్కర్ అన్న మాటలను నేటి పాలకులు గ్రహించి పని చేయాలన్నారు.